అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 209 | 08-09-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## ప్రభుత్వం చేపట్టిన కీలక జీఎస్టీ

# సంస్కరణలపై సమావేశం




- సాధారణ ఎంపీలా సమావేశానికి హాజరైన ప్రధాని మోదీ
- తన నిరాడంబరతను మరోసారి చాటుకున్న ప్రధాని



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నిరాడం బరతను మరోసారి చాటుకున్నారు. పార్ల మెంట్ ప్రాంగణంలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో జరిగిన బీజేపీ వర్క్‌షాప్‌లో ఆయన తోటి పార్లమెంట్ సభ్యుల తో పాటు చివరి వరుసలో కూర్చొని అందరినీ ఆశ్చర్యప రిచారు. దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో ప్రభుత్వం చేపట్టిన కీలక సంస్కరణ లపై జరిగిన ఈ సమావే శంలో ఆయన ఒక సాధా రణ ఎంపీలా పాల్గొన్నారు.

వార్త 2లో

## ఒవైసీకి థాంక్స్ చెప్పిన

# సీఎం రేవంత్ రెడ్డి

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు
- మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ
- ఒవైసీకి ఫోన్ చేసి మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సోషల్ మీడియా వేదికగా ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం
- ఇంకా ఏ నిర్ణయం తీసుకోని బీఆర్ఎస్ పార్టీ

వివరాలు 2లో..




ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం ప్రక టించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## 12 ఏళ్ల నాటి మన్మోహన్ ట్వీట్‌తో

# కాంగ్రెస్‌పై బీజేపీ ఫైర్

- మన్మోహన్ సింగ్ పాత సోషల్ మీడియా పోస్ట్‌తో కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శలు
- రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేస్తానంటూ నాటి ప్రధాని కార్యాలయం నుంచి ట్వీట్
- యూపీఏ పాలనలో పీఎంవో దుస్థితికి ఇదే నిదర్శనమని ఆరోపణ
- ప్రధాని మోదీ నాయకత్వంతో పోలుస్తూ బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ వ్యాఖ్య
- అధికారిక హోదాను పార్టీ పనులకు వాడారంటూ బీజేపీ విమర్శ

2 లో..




సరిగ్గా 12 ఏళ్ల క్రితం నాటి ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ఆధా రంగా చేసుకుని బీజేపీ... కాంగ్రెస్ పార్టీపై ఆదివారం తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అధికారిక ఖాతా నుంచి వచ్చిన ఆ పోస్ట్, అప్పటి యూపీఏ ప్రభుత్వంలో ప్రధాని కార్యాలయం (పీఎంవో) ఎంత బలహీనంగా ఉండేదో చెప్పడానికి నిదర్శనమని బీజేపీ ఆరోపించింది. బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాలవీయ ఈ విషయంపై 'ఎక్స్' వేదికగా స్పందించారు.

## గురుకులాలను నరక

# కూపాలుగా మార్చారు

- రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్
- కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్
- సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ
- కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్



వార్త 2లో

2 లో..



## హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం వేళ విషాదం... ఇద్దరు మహిళల మృతి

## ట్రంప్ దుందుడుకు

# చర్యలు...

- ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా
- అమెరికా ఔట్‌సోర్సింగ్‌పై ట్రంప్ విధానాలతో ఐటీ రంగంలో ఆందోళన
- రంగంలోకి దిగిన కేంద్రం..
- విదేశీ కంపెనీలతో, ప్రభుత్వాలతో చర్చలు
- ఐటీ ఉద్యోగాలను కాపాడతామని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ భరోసా
- సేవలపైనే కాకుండా, దేశీయ తయారీ రంగంపైనా ప్రభుత్వం దృష్టి
- ఈ ఏడాది ఐటీ రంగంలో మంచి వృద్ధి ఉంటుందన్న నాస్కామ్ అంచనా
- కొత్తగా లక్షకు పైగా ఉద్యోగాలు వస్తాయని నివేదిక వెల్లడి

2 లో..

# ఒవైసీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు

మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ

ఒవైసీకి ఫోన్ చేసి మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సోషల్ మీడియా వేదికగా ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం

ఇంకా ఏ నిర్ణయం తీసుకోని బీఆర్ఎస్ పార్టీ

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం ప్రక టించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒవైసీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి మద్దతుగా ముందుకు వచ్చినందుకు అసదుద్దీన్ ఒవైసీ భాయ్‌కి ధన్యవాదాలు" అని రేవంత్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి తనతో ఫోన్‌లో మాట్లాడి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని కోరినట్లు ఒవైసీ వెల్లడించారు. హైదరాబాదీ అయిన సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. తాను జస్టిస్ రెడ్డితో కూడా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఒవైసీ పేర్కొన్నారు. వాస్తవానికి, ఎంఐఎం పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామి కానప్పటికీ ఈ మద్దతు ప్రకటించడం గమనార్హం. మరోవైపు, "తెలుగు ఆత్మగౌ రవం" నినాదంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రాజకీయ పార్టీలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అయితే, తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ ఇంకా ఏ అభ్యర్థికి మద్దతిచ్చేది ప్రకటించలేదు. రాష్ట్రానికి యూరియా కొరతను తీరుస్తామని హామీ ఇచ్చిన వారికే తమ మద్దతు ఉంటు ందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గతంలో వ్యాఖ్యాని ంచారు. రాజ్యసభలో బీఆర్ఎస్‌కు నలుగురు సభ్యులు ఉన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది. అధికార టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయేలో భాగస్వాములు కావడంతో తమ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ప్రకటించాయి. అదేవిధంగా, ఏ కూటమిలోనూ లేని వైసీపీ కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి, ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ మీద శనివారం జైలు నుంచి విడుదలయ్యారు. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుండగా, తెలుగు రాష్ట్రాల్లోని పార్టీలు భిన్న వైఖరులతో ముందుకు సాగుతున్నాయి.

# 12 ఏళ్ల నాటి మన్మోహన్ ట్వీట్‌తో కాంగ్రెస్ పై బీజేపీ ఫైర్

మన్మోహన్ సింగ్ పాత సోషల్ మీడియా పోస్ట్‌తో కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శలు

రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేస్తానంటూ నాటి ప్రధాని కార్యాలయం నుంచి ట్వీట్

యూపీఏ పాలనలో పీఎంవో దుస్థితికి ఇదే నిదర్శనమని ఆరోపణ

ప్రధాని మోదీ నాయకత్వంతో పోలుస్తూ బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ వ్యాఖ్య

అధికారిక హోదాను పార్టీ పనులకు వాడారంటూ బీజేపీ విమర్శ

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

సరిగ్గా 12 ఏళ్ల క్రితం నాటి ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ఆధా రంగా చేసుకుని బీజేపీ... కాంగ్రెస్ పార్టీపై ఆదివారం తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అధికారిక ఖాతా నుంచి వచ్చిన ఆ పోస్ట్, అప్పటి యూపీఏ ప్రభుత్వంలో ప్రధాని కార్యాలయం (పీఎంవో) ఎంత బలహీనంగా ఉండేదో చెప్పడానికి నిదర్శనమని బీజేపీ ఆరోపించింది. బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాలవీయ ఈ విషయంపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. 2013 సెప్టెంబర్ 7న ప్రధాని కార్యాలయం చేసిన పోస్ట్‌ను ఆయన ట్యాగ్ చేశారు. "అప్పటికి, ఇప్పటికీ ఇదే తేడా" అంటూ తన విమర్శలకు పదును పెట్టారు. అప్పట్లో దేశ పరిస్థితి ఎలా ఉండేదంటే, స్వయంగా ప్రధానమంత్రి కార్యాలయం కూడా కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ వైఫల్యాలను, గందరగోళాన్ని బయటపెట్టేలా పోస్టులు చేయాల్సి వచ్చిందని ఆయన అన్నారు. 2013లో మన్మోహన్ సింగ్ కార్యాలయం నుంచి వెలువడిన ఆ పోస్ట్‌లో, "మిస్టర్ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయడానికి నేను సంతోషిస్తాను – పీఎం" అని ఉంది. ఈ పోస్ట్‌ను ఉటంకిస్తూ మాలవీయ, "ఒక దేశ ప్రధాని కార్యాలయం అధికారిక ఖాతా నుంచి ఇలాంటి సందేశాలు పోస్ట్ చేయాల్సి వచ్చిందంటే, క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేవో అర్థం చేసుకోవచ్చు" అని వ్యాఖ్యానించారు. యూపీఏ హయాంలో ప్రభుత్వ పాలనలో పార్టీ జోక్యం ఏ స్థాయిలో ఉండేదో, పీఎంవో వనరులను పార్టీ వ్యవహారాలకు ఎలా దుర్వినియోగం చేశారో దీని ద్వారా తెలుస్తోందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పీఎంవో నిర్ణయాధికారంలో ఎంతో స్పష్టత, పటిష్టత ఉన్నాయని, యూపీఏ హయాంలో అందుకు భిన్నమైన పరిస్థితులు ఉండేవని మాలవీయ పోల్చి చెప్పారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ సైతం పాల్గొన్న బీజేపీ ఎంపీల వర్క్‌షాప్ పార్లమెంట్ ప్రాంగణంలో జరుగుతున్న తరుణంలో అమిత్ మాలవీయ ఈ విమర్శలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.




# ప్రభుత్వం చేపట్టిన కీలక జీఎస్టీ సంస్కరణలపై సమావేశం

సాధారణ ఎంపీలా సమావేశానికి హాజరైన ప్రధాని మోదీ

తన నిరాడంబరతను మరోసారి చాటుకున్న ప్రధాని

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నిరాడంబరతను మరోసారి చాటుకున్నారు. పార్లమెంట్ ప్రాంగణంలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో జరిగిన బీజేపీ వర్క్‌షాప్‌లో ఆయన తోటి పార్లమెంట్ సభ్యులతో పాటు చివరి వరుసలో కూర్చొని అందరినీ ఆశ్చర్యపరిచారు. దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో ప్రభుత్వం చేపట్టిన కీలక సంస్కరణలపై జరిగిన ఈ సమావేశంలో ఆయన ఒక సాధారణ ఎంపీలా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో జీఎస్టీ సంస్కరణలకు మద్దతుగా బీజేపీ ఎంపీలందరూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. సెప్టెంబర్ 3న జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలతో దేశ పరోక్ష పన్నుల విధానంలో సరికొత్త శకం మొదలైంది. ఈ మార్పుల ప్రకారం, దేశవ్యాప్తంగా ఇకపై 5 శాతం, 18 శాతం అనే రెండు ప్రధాన పన్ను శ్లాబులు మాత్రమే ఉంటాయి. అయితే, సిన్ గూడ్స్ (హానికర ఉత్పత్తులు)పై 40 శాతం అధిక పన్ను వర్తిస్తుంది. ఈ సంస్కరణల ఫలితంగా పలు నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. కిరాణా సరుకులు, బట్టలు, పాదరక్షలు, ఎరువులు, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తులు వంటివి చౌకగా లభించనున్నాయి. గతంలో 12 శాతం, 28 శాతం పన్ను శ్లాబుల్లో ఉన్న అనేక వస్తువులను ఈ రెండు కొత్త శ్లాబుల్లోకి మార్చడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ, మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ కింద ఉపశమనం కల్పిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఆ హామీకి అనుగుణంగానే ఈ సంస్కరణలు చేపట్టినట్టు తెలుస్తోంది. ఈ మార్పుల వల్ల ప్రజల చేతిలో డబ్బు మిగిలి, కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా వినియోగం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్

కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్

సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ

కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య

సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల పరిస్థితిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు నరక కూపాలుగా మారాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు, విష జ్వరాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందిస్తూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూట లయ్యాయి. కల్తీ ఆహారం పెడితే జైలుకేనని చేసిన హెచ్చరికలు గాలి మాటలయ్యాయి" అని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 2500 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబరపు ప్రకటనలు ఇచ్చే బదులు, వారికి సకాలంలో జీతాలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "నాడు కేసీఆర్ గురుకులాల సంఖ్యను 294 నుంచి 1024కి, విద్యార్థుల సంఖ్యను లక్షా 90 వేల నుంచి ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారు. విద్యపై పెట్టే ఖర్చును ఆయన పెట్టుబడిగా భావించారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి పడిపోయింది" అని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గాడితప్పిన గురుకుల వ్యవస్థను చక్కదిద్దాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం వేళ విషాదం... ఇద్దరు మహిళల మృతి

హైదరాబాద్‌లో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు

ఇద్దరు మహిళలు మృతి, మరో ఐదుగురికి గాయాలు

మద్యం మత్తులో పోలీసు జీపును ఢీకొట్టిన కారు

ప్రమాదంలో 20 ఏళ్ల యువతి అక్కడికక్కడే మృతి

గణేశ్ నిమజ్జన వాహనం ఢీకొని జీహెచ్ఎంసీ కార్మికురాలి మృతి

రెండు ఘటనలపై కేసులు నమోదు చేసిన పోలీసులు

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

నగరంలో గణేశ్ నిమజ్జన వేడుకలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఆదివారం వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మహిళలు మృతి చెందగా, ముగ్గురు పోలీసు కానిస్టేబుళ్లతో సహా ఐదుగురు గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. గుల్జార్ హౌస్ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున 4:20 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గణేశ్ నిమజ్జన బందోబస్తులో భాగంగా డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ బృందం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మద్యం మత్తులో ఉన్న ఓ యువకుడు అతివేగంగా కారు నడుపుతూ పోలీసు జీపును బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న కశ్వి (20) అనే యువతి అక్కడికక్కడే మరణించింది. కారులో ఉన్న మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడగా, వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో ముగ్గురు పోలీసు కానిస్టేబుళ్లకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. కారులో మొత్తం ముగ్గురు యువతులు సహా ఐదుగురు యువకులు ఉన్నారని, వారంతా మద్యం సేవించినట్లు పోలీసులు గుర్తించారు. వాహనం నుంచి మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, లంగర్ హౌస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో, బషీర్‌బాగ్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న ఓ జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలు మృతి చెందింది. గుడిమల్కాపూర్‌కు చెందిన రేణుక (35) అనే కార్మికురాలు రోడ్డు దాటుతుండగా, నిమజ్జన ఊరేగింపునకు చెందిన ఓ వాహనం ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో తోటి కార్మికులు సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు వాహనం డ్రైవర్ గజానంద్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# ట్రంప్ దుందుడుకు చర్యలు...

ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా

అమెరికా ఔట్‌సోర్సింగ్‌పై ట్రంప్ విధానాలతో ఐటీ రంగంలో ఆందోళన

రంగంలోకి దిగిన కేంద్రం.. విదేశీ కంపెనీలతో, ప్రభుత్వాలతో చర్చలు

ఐటీ ఉద్యోగాలను కాపాడతామని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ భరోసా

సేవలపైనే కాకుండా, దేశీయ తయారీ రంగంపైనా ప్రభుత్వం దృష్టి

ఈ ఏడాది ఐటీ రంగంలో మంచి వృద్ధి ఉంటుందన్న నాస్కామ్ అంచనా

కొత్తగా లక్షకు పైగా ఉద్యోగాలు వస్తాయని నివేదిక వెల్లడి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఔట్‌సోర్సింగ్‌పై కఠిన వైఖరి అవలంబించవచ్చనే భయాలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సుమారు 300 బిలియన్ డాలర్ల విలువైన దేశీయ టెక్నాలజీ పరిశ్రమను, దానిపై ఆధారపడిన లక్షలాది ఉద్యోగాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు వెళుతున్నట్లు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. అమెరికాలోని ట్రంప్ మద్దతుదారులు 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (%హీూ+ూ%)' నినాదంతో అవుట్‌సోర్సింగ్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దీనిపై ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విని వైష్ణవ్ స్పందించారు. "భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు), భారీ సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో మేం నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. అదే సమయంలో అమెరికా, యూరప్, జపాన్, ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చిస్తున్నాం. అత్యున్నత నాణ్యతతో కూడిన ఉపాధిని అందిస్తున్న ఈ కీలక పరిశ్రమ చెక్కుచెదరకుండా, మరింత వృద్ధి చెందేలా చూడటమే మా లక్ష్యం" అని ఆయన వివరించారు. ఇటీవల, ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన వ్యాఖ్యలు ఈ ఆందోళనలకు మరింత ఆజ్యం పోశాయి. విదేశీ రిమోట్ వర్కర్లపై టారిఫ్‌లు (పన్నులు) విధించాలని, అమెరికాకు రిమోట్‌గా సేవలు అందించే దేశాలు కూడా వస్తువుల మాదిరిగానే పన్నులు చెల్లించాలని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఇది నేరుగా భారతదేశ విదేశీ మారకద్రవ్య ఆర్జనపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారత ఐటీ సేవల రంగంలో ప్రస్తుతం 56 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. దేశ ఎగుమతి ఆదాయంలో ఈ రంగం వాటా చాలా కీలకం. అయితే, కేవలం సేవల ఎగుమతులపైనే ఆధారపడకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను కూడా బలోపేతం చేస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు. "దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని శక్తిమంతం చేస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ల తయారీలో మన వాటా గణనీయంగా పెరిగింది. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన అన్ని పరికరాలను ఒక్కొక్కటిగా దేశంలోనే తయారు చేసేలా సరఫరా గొలుసును స్థానికీకరిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటీ ఉద్యోగాలను కాపాడుకుంటూనే, దేశంలోని నైపుణ్యం కలిగిన యువతకు తయారీ రంగంలో కొత్త అవకాశాలు సృష్టించడమే తమ ద్వంద్వ ని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఐటీ పరిశ్రమల సంస్థ నాస్కామ్ అంచనాల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో భారత టెక్నాలజీ రంగం 5.1 శాతం వృద్ధితో 282.6 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించనుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది 300 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటుతుందని అంచనా. ఈ రంగంలో కొత్తగా 1,26,000 ఉద్యోగాలు కూడా రానున్నాయని నాస్కామ్ తన నివేదికలో పేర్కొంది.

# ఆస్తిని రాయించుకుని తల్లిని గెంటేసిన తనయుడు

### ఎయిడ్స్ ఉందని ప్రచారంతో చేసిన దుర్మార్గుడు

### న్యాయం కోసం కలెక్టర్‌ను ఆశ్రయించిన తల్లి

**జోగులాంబ గద్వాల,**

సమాజంలో రోజురోజుకూ దుర్మార్గాలు పెరిగిపోతున్నారు. ఆస్తి కోసం కొందరు దుర్మార్గులు ఎంతకైనా తెగిస్తున్నారు. నవమాసాలు మోసిన కన్న తల్లినే కడతేర్చుతున్నారు. ఇలాంటి ఘటనలు ఇప్పటికే ఎన్నో జరిగాయి. తాజాగా మరో నీచమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆస్తి మొత్తం రాయించుకున్నాక.. కన్న తల్లికి ఎయిడ్స్ ఉందని కొడుకే పుకార్లు పుట్టించి ఇంట్లో నుంచి గెంటేశాడు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకుంది. గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన హుస్సేన్‌బీ (80) పేరిట 8 ఎకరాల భూమి ఉంది. జీవిత కాలం దగ్గరుండి మరీ చూసుకుంటానని చిన్న కుమారుడు ఇస్మాయిల్ ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. కసాయి కుమారుడి మాటలు నమ్మిన హుస్సేన్‌బీ తన పేరుపై ఉన్న భూమిని కొడుకు ఇస్మాయిల్, కోడలు సాభేరాభాను పేరిట రాయించింది. రామాపురం శివారు, జూలకల్ శివారులోని భూమిని శాంతినగర్ తహసీల్దార్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. హుస్సేన్‌బీ పేరిట ఉన్న మొత్తం భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక కొడుకు ఇస్మాయిల్, కోడలు సాభేరాభాను ప్లేట్ మార్చారు. కొడుకు తల్లిని వేధించడం మొదలు పెట్టాడు. ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని ఎన్నో మాటలు అన్నాడు. చివరకు తల్లికి ఎయిడ్స్ ఉందని ప్రచారం చేసి ఇంటి నుంచి గెంటేశాడు. దాంతో గ్రామంలో ఆమెకు కనీసం ఎవరూ మంచినీరు కూడా ఇవ్వలేదు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కె.మోహన్ రావు సాయంతో జిల్లా కలెక్టర్, ఎస్పీలను హుస్సేన్‌బీ ఆశ్రయించారు. తన రెండో కుమారుడు, కోడలు నమ్మించి మోసం చేశారని, తన బాగోగులు చూడటం లేదని, మానసికంగా కృంగదీశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వద్ద ఉన్న తులం బంగారం, బ్యాంక్ ఖాతాలోని డబ్బు తీసుకున్నారని తెలిపారు. గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి.. మళ్లీ తన పేరున భూమి నమోదు చేయాలని కోరారు. తన ఇంటిలో ఎవరూ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను హుస్సేన్‌బీ కోరారు. న్యాయం చేస్తామని కలెక్టర్, ఎస్పీలు ఆమెకు హామీ ఇచ్చారు.

# భారీ వర్షాంతో వరంగల్ అతలాకుతలం

### అనేక కాలనీల్లో మోకాలు లోతు నీళ్లు

### వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

**వరంగల్,**

వరంగల్ జిల్లాలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. వరంగల్ నగరంలో వర్షం దంచి కొట్టింది. వరంగల్ నగరంలోని వివేకానంద కాలనీ, సాయి గణేష్ కాలనీ, శివనగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీల్లోకి వరద నీరు భారీగా చేరింది. భారీ వర్షానికి గోకుల్ నగర్, శాంతి నగర్, కాలనీలకు ముంపు ముప్పు పొంచి ఉంది. కరీమాబాద్, రంగశాయిపేట, కాశీబుగ్గ ప్రాంతాలు మోకాళ్ల లోతు వరద నీళ్లలో కూరుకుపోయాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ప్రధాన రహదారులపై నీరు చేరడంతో వరంగల్ నగరంలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. లోతట్టు- ప్రాంతాల్లో ఇళ్లు, షాపుల్లోకి వరద నీళ్లు రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. గడిచిన 12 గంటల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 92.9 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసర సహాయం కోసం హెల్ప్ లైన్ నంబర్లు ఏర్పాటు- చేశారు

# మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం

### తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

**విశాఖపట్టణం,**

మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. బుధవారం నాటికి ఇది అల్ప పీడనంగా బలపడే అవకాశం ఉంది. ఆరు రోజులపాటు- ఏపీకి విస్తారంగా వానలు కురిసే అవకాశం ఉంది.. నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. రేపు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.. ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లా రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీరం వెంబడి 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయి.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ వెల్లడించింది.. మరోవైపు అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో గత 5-6 రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వానలతో దాదాపుగా అన్ని జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వరదలకు చెరువులు, జలాశయాలు నిండిపోయాయి. మరోవైపు రహదారులపై వరద చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. భారీ వర్షాలకు హైదరాబాద్ నగర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. ప్రయాణికులు గంటల పాటు- ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షం పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్ష సూచన నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. నగర వాసులకు ఓ సూచన చేశారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల్లోగా ఇళ్లకు చేరుకునేలా ఎ÷-లాన్ చూసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి సాయంత్రం షిఫ్ట్ ఉన్నవారు ఇంటి నుంచే పని చేసేలా ఎ÷-లాన్ చేసుకోవాలని ఓ ప్రకటన రిలీజ్ చేశారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

### హైదరాబాద్ విద్యార్థిని శ్రీజావర్మ దుర్మరణం

**హైదరాబాద్,**

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని మృతి చెందింది. ఎంఎస్ కోసం అమెరికా వెళ్లిన శ్రీజావర్మ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. శ్రీజావర్మ ఈ మధ్యే ఎంఎస్ పూర్తి చేసింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వచ్చి భోజనం చేసేందుకు కారులో రెస్టరంట్‌కు వెళ్లింది. భోజనం చేసి తిరిగి వస్తుండగా ఆమె వాహనాన్ని ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీజా వర్మ తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో శ్రీజా వర్మతో పాటు ఆమె స్నేహితురాలు కూడా ఉన్నట్లు- సమాచారం. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా రామారుకల గ్రామానికి చెందిన శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజా వర్మ, శ్రేయా వర్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ వర్మ దంపతులు బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం నగరానికి వలస వచ్చారు. మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీకృష్ణానగర్‌లో నివాసముంటున్నారు. శ్రీనివాస్ వర్మ డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. ఆయన భార్య ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. వీరి పెద్ద కుమార్తె శ్రీజా వర్మ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. శ్రీనివాస్ వర్మ చిన్న కుమార్తె శ్రేయా వర్మ సైతం ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లింది. ఈ వార్త తెలియడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

# రెండు జడ్పీటీసిల కోసం ఇంత దారుణమా

### దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం

### టిడిపి ఏజెంట్‌లా డిఐజి కోయ ప్రవీణ్

### మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు



**అమరావతి,**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు ఎప్పుడూ జరగనంత ఘోరంగా జరుగుతున్నాయని వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 2017లో నంద్యాల కంటే దారుణంగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.. మంగవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాల నుంచి టీడీపీ కార్యకర్తలు క్యూ లైన్లో నిలబడి ఓట్లు వేస్తున్నారని.. దొంగ ఓట్లు- వేసిన వాళ్ళ పేర్లతో సహా మా నేతలు వివరాలు తెలిపారన్నారు.. పోలీస్ యంత్రాంగం వైసీపీ నేతలను బూతుల దగ్గరకు రాకుండా అడ్డుకున్నారు.. మా పార్టీ ఎంపీ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ఇష్టానుసారం తిప్పారని మండిపడ్డారు.. ఇవాళ ఖాకీ దుస్తులు వేసుకున్న సంగతి మర్చిపోయి టీడీపీ ఏజెంట్ లా ఎన్నిక జరిపే కార్యక్రమం డీఐజీ కోయా ప్రవీణ్ చేపట్టారని ఆరోపించారు. ఇంత దారుణంగా ఆయన ప్రవర్తిస్తుంటే సమాజం చూస్తూ ఊరుకుంటుందా..? అని ప్రశ్నించారు. పోలీసులు దొంగ ఓట్లు వేసే వాళ్లను అడ్డుకోకుండా వీళ్ళే తీసుకువెళ్లి వేయిస్తున్నారు.. పులివెందుల వైసీపీ కార్యాలయంలో అవినాష్ రెడ్డి కూర్చుంటే స్వయంగా డీఐజీ వెళ్ళారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. మరో డీఎస్పీ నానా దుర్భాషాలు ఆడారని.. కార్యాలయం బయట ఉన్న జనాన్ని చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.. మీరు ఖాకీలు వదిలి పచ్చ చొక్కాలు వేసుకుని తిరిగితే బాగుంటు-ంది.. నేను రాజకీయాల్లోకి వచ్చాక ఇలాంటి రాజకీయాలు చూడలేదని విమర్శించారు.. మీరు తీసుకువచ్చిన సంస్కృతి మిమ్మల్ని, మీ కొడుకును వెంటాడదా..? అని నిలదీశారు. చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు.. మీకు ఓటేసిన వాళ్లకు చంద్రబాబు ఎందుకు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తు న్నారన్న భావన కలగదా..? అన్నారు. పోలీసులే ఎన్నికలు చేసే దుష్ట సంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు వాళ్ళు విచ్చలవిడిగా పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు చేసుకునేందుకు అవినాష్ రెడ్డిని అడ్డుకుంటు-న్నారు.. చంద్రబాబు దగ్గర శెభాష్ అనిపించుకునే ప్రయత్నం చేస్తున్న డీఐజీ కోయా ప్రవీణ్.. దీనికి తప్పనీ సరిగా మూల్యం చెల్లించుకోకతప్పదు.. ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతుంటే మా ఓటు మాకు ఇప్పించండి అని జనం ఎందుకు పోలీసుల కాళ్లు పట్టుకుంటున్నారు.. మహిళలు తమ ఓట్ల కోసం ధర్నాలు చేస్తున్నారు.. అక్కడేం జరుగుతుందో రాష్ట్రం మొత్తం చూస్తున్నారు.. జమ్మలమడుగు వైస్ చైర్మన్ వచ్చి దొంగ ఓట్లు- వేసి వెళ్ళారు.. వైసీపీ కార్యకర్తలు బయటకు రాకుండా చేసి పోలీసుల సమక్షంలోనే దొంగ ఓట్లు- వేసుకున్నారని మాజీ మంత్రి అంబటి వ్యాఖ్యానించారు.

# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

### నాటి పాలకుల దృష్టి లోపం

### సమర్థ నాయకత్వ లోపంతో సమస్యలు

**న్యూఢిల్లీ,**



బ్రిటిష్ పాలకలు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్త చిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.

# రేవంత్‌రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్

### బిసి రిజర్వేషన్లతో పాటు...స్థానిక ఎన్నికలు

### గెలుపు కోసం బిఆర్ఎస్, బిజెపిల వ్యూహాలు

**హైదరాబాద్,**


జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య వంటి సమస్యలు ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమయం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటుంది. దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మంత్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్ష నటరాజన్ పెత్తనం కూడా ఎక్కువగా కనిపిస్తోంది. సొంతంగా సమీక్షలు, పాదయాత్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతున్నారు. జూబ్లీహిల్స ఉప ఎన్నికలో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలలం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడు కుంటారు. అలాగే పదిమంది ఎమ్మెల్యలే వ్యవహారంలో తేడావచ్చి ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. అందుకే సాధారణ ఎన్నికల కన్నా, ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికలు సవాల్‌గా మార నున్నాయి. బిసి రిజర్వేషన్లు ప్రకటించి, కేంద్రానిదే తప్పంటూ బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు కూడా ఫలించవని తెలుసుకోవాలి. బిజెపి ఈ విషయంలో రేవంత్‌ను చెండాడేందుకు ఇప్పటికే రకరకాలుగా విమర్శలు చేస్తోంది. రిజర్వేషన్ల గండం ఎలా గట్టెక్కుతారన్నది కూడా ఇక్కడ ముఖ్యమే. చావోరేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం కావాల్సిన తరుణమిది. రానున్న ఎన్నికలో ఎక్కడ ఓటమిపాలైనా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. జూబ్లీహిల్స్‌కు సంబంధించి ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇకపోతే జూబ్లీహిల్స్ రాజకీయం క్షేత్రస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ఉప ఎన్నికల పోరును కార్యక్షేత్రంలోనే తేల్చుకునేందుకు సమాయత్తమవుతున్నాయి. విపక్ష బిఆర్ఎస్ కూడా ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమయ్యింది. అందువల్ల బిఆర్ఎస్ ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడబోతున్నది. కాంగ్రెస్ వైఫల్యాలనే ఎక్కువగా ప్రచారానికి ఉపయోగించుకోనుంది. ఇక్కడ గెలవడం ద్వారా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. ఇక్కడ విజయం సాధించి తెలంగాణలో ఇక బిజెపి, కాంగ్రెస్‌లకు స్థానం లేదని నిరూపించాలన్న పట్టుదలతో బిఆర్ఎస్ ఉంది. మరోవైపు ఈ ఉపఎన్నికకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్త మవుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు వ్యూహరచన లో తలమునకలై ఉన్నాయి. ఎలాగైనా సరే సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో బిఆర్ఎస్, ఈ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భాజపా భావిస్తోంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పట్టు సాధించేందుకు పావులు కదుపుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ తమ అభ్యర్థులు ఎవరన్నది బహుశా ఎన్నికల ప్రకటన వచ్చే వరకు నానబెట్టడం ఖాయం.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# సంబురాలు చేసుకోండి, కానీ..!

2025 ఆగస్టు 14న స్టాండర్డ్ అండ్ ప్యూర్ (ఎస్ అండ్ పీ) గ్లోబల్ రేటింగ్స్ భారత సార్వభౌమాధికార క్రెడిట్ రేటింగ్‌ను 'బీబీబీ (మైనస్)' నుంచి 'బీబీబీ'కి పెంచింది. తద్వారా 18 ఏండ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్‌లో అత్యల్ప స్థాయిలో ఉన్న రేటింగ్‌కు ముగింపు పలికినట్టు అయ్యింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ రేటింగ్ సవరణ ఆర్థిక రంగంతోపాటు పాలకులకు ఆనందాన్ని కలిగించింది. అధికార పార్టీ నేతలు, మద్దతుదారులు ఈ అప్‌గ్రేడ్‌ను దేశ ఆర్థిక స్థిరత్వానికి నిదర్శనమని పేర్కొంటున్నారు. కానీ, అనుమానాస్పదమైన అంకెలు, సందేహాస్పదమైన డేటా, నెరవేరని సామాజిక-ఆర్థిక వాగ్దానాల నీడలో భారత ఆర్థిక వ్యవస్థలో మార్పులను గత కొన్నేండ్లుగా గమనిస్తున్న నాలాంటి ఫైనాన్షియల్ జర్నలిస్టు, కార్పొరేట్ న్యాయవాదికి రేటింగ్ అప్‌గ్రేడ్‌పై ఆచితూచి స్పందించాల్సిన సందర్భం ఇది. భారత క్రెడిట్ రేటింగ్ అప్‌గ్రేడ్ అవ్వడం కేవలం ఒక సంకేతం కాదు. గ్లోబల్ ఇన్వెస్టర్లు, రుణదాతల్లో భారత పబ్లిక్ ఫైనాన్స్, క్రెడిట్ విశ్వసనీయత గణనీయంగా మెరుగుపడిందనడానికి నిదర్శనం. భారత కంపెనీలు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో చౌకగా నిధులను పొందవచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెరిగే అవకాశం ఉంది. రూపాయి, సావరిన్ బాండ్లు విశ్వసనీయతను సంతరించుకుంటాయి. విదేశీ రుణ ఖర్చులు తగ్గుతాయి. మన ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించడంతో భారత్ వాణిజ్య రంగంలో సవాళ్లను ప్రస్తుతం ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో బలమైన క్రెడిట్ రేటింగ్ ఉండటం ఎంతో కీలకం. ఎస్ అండ్ పీ తాజా రేటింగ్ అనేది బలమైన స్థూల ఆర్థిక మౌలిక అంశాలు, మెరుగైన ద్రవ్య విశ్వసనీయత, స్థిరమైన ఆర్థిక ఏకీకరణలపై ఆధారపడింది. భారత రుణ-జీడీపీ నిష్పత్తి ప్రస్తుతమున్న 83 శాతం నుంచి 2029 ఆర్థిక సంవత్సరం నాటికి 78 శాతానికి తగ్గుతుందని ఈ ఏజెన్సీ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం వచ్చే మూడేండ్ల సగటు జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతం ఉండవచ్చని భావిస్తున్నది. కరోనా మహమ్మారి తర్వాత పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులతో ఈ వృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం చెప్తున్నది. అయితే, ఈ వెలుగుజిలుగుల శీర్షికల నడుమ భారత ఆర్థిక పథం సంక్లిష్టంగా ఉన్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 2014 నుంచి భారత ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల కనిపిస్తున్నప్పటికీ, బీజేపీ పాలనలో అధికారిక డేటా రిపోర్టింగ్, విధాన ఫలితాలపై మొదటినుంచీ వివాదాలున్నాయి. స్వతంత్ర పరిశీలకులు, ఆర్థిక నిపుణులు డేటా సమగ్రతను ప్రశ్నిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా భారత ఆర్థిక శాఖ మాజీ సలహాదారు అర్వింద్ సుబ్రమణియన్ అనేక ఆరోపణలు చేశారు. 2012 తర్వాత జీడీపీ వృద్ధి గణాంక విధానంలో సర్దుబాట్ల వల్ల 2-2.5 శాతం అధికంగా అంచనా వేశారని ఆయన అంటున్నారు. జీడీపీ సగటు వృద్ధిరేటు 7 శాతమని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. కానీ, ఇతర అంచనాలు మాత్రం అది 5 శాతం ఉండొచ్చని సూచిస్తున్నాయి. ఇది విధానాలు, రాజకీయాలపై పర్యవసానాలను కలిగి ఉంటుంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని ప్రధాని మోదీ పదే పదే చెప్పే వాగ్దానం నెరవేరలేదు. లీక్ అయిన 2017-18 నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్‌వో) నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగిత రేటు 6.1 శాతం. ఇది గత 45 ఏండ్లలో అత్యధికం. ఈ నివేదిక విడుదలను ఆలస్యం చేస్తూ, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)ను హైలైట్ చేయాలని ప్రభుత్వం చూసింది. కానీ, అర్బన్, యువతలో నిరుద్యోగంపై అంచనాలను చాలా తక్కువ చేసి చూపడం కొనసాగుతున్నదని విమర్శకులు అంటున్నారు. 2011-12 నుంచి 2018 మధ్యకాలంలో 1.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. నిరంతరం ఉద్యోగాల సృష్టి కోసం అత్యధిక డిమాండ్ ఉండే, అధిక జనాభా ఉన్న ఈ దేశంలో ఇది పెద్ద ఎదురుదెబ్బ. దేశంలో తయారీ రంగంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, ఎగుమతులను పెంచడానికి ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం 'మేక్ ఇన్ ఇండియా'. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, 2014లో జీడీపీలో 15 శాతం ఉన్న తయారీరంగం వాటా 2022 నాటికి 13 శాతానికి పడిపోయింది. అదే సమయంలో దీర్ఘకాల ఉద్యోగాల సృష్టి లేదా ఎగుమతుల్లో పురోగతి సాధించినట్టు స్పష్టమైన ఆధారాలు లేవు. అందుకు బదులుగా సేవల రంగం, అనధికారిక ఆర్థిక వ్యవస్థ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇటీవలి సంక్షోభ సమయంలో ఈ బలహీనత బయటపడింది. దేశంలో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతిఆయోగ్ చెప్తున్నది. కానీ, వరల్డ్ బ్యాంక్, ఆక్స్‌ఫామ్ వంటి స్వతంత్ర సంస్థల అంచనాలు భిన్నంగా ఉన్నాయి. భారత్‌లో పేదరికం 1215 శాతానికి దగ్గరగా ఉండవచ్చని వరల్డ్ బ్యాంక్ అంచనా వేసింది. అయితే ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం.. భారతదేశంలోని అత్యంత ధనవంతులైన 1 శాతం మంది వద్ద జాతీయ సంపదలో 40 శాతం పోగుబడింది. ఇది 2014లో ఉన్న 22 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. అసమానతలో గణనీయమైన పెరుగుదలను ఇది సూచిస్తున్నది. ప్రభుత్వం వాగ్దానం చేసినట్టుగా సంపద పెరుగుదల ఫలితాలు సామాన్యులకు చేరలేదు. భారత వృద్ధి దృశ్యం నుంచి అనేక వర్గాలు మినహాయించబడ్డాయి. ఎస్ అండ్ పీ రేటింగ్ అప్‌గ్రేడ్ అనేది భారత ఆర్థిక క్రమశిక్షణ, లోటు నియంత్రణ, ద్రవ్య విజ్ఞతపై ఆధారపడి ఉంది. మహమ్మారి అనంతరం ఉద్దీపనల వల్ల ఆర్థిక లోటు 2020-21లో ఉన్న 9.3 శాతం నుంచి 202526 నాటికి 4.4 శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. ద్రవ్య లోటు తగ్గింపు కోసం ప్రభుత్వం సులభమైన, సరళమైన విధానాన్ని ఎంచుకున్నది. మూలధన వ్యయాన్ని 201415లో 1.6 శాతం నుంచి 202526లో 3 శాతానికిపైగా పెంచింది. అదే సమయంలో సంక్షేమం, మౌలిక రంగంలో వయాన్ని బలోపేతం చేస్తున్నది. అయితే, శీర్షికల్లో మాత్రమే కనిపించే పురోగతి ఈ అంకెల గారడీని దాచిపెడుతుందని పరిశీలకులు విమర్శిస్తున్నారు. బడ్జెట్ వెలుపల రుణాలు, బడ్జెట్ పరిధికి మించిన సబ్సిడీలు, నామమాత్రపు జీడీపీ అంచనాలు.. వాస్తవ రుణాలు, లోటు స్థాయిలను మరుగునపరిచాయని చెప్పవచ్చు. 202425 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం 9.4 శాతం పెరిగినప్పటికీ, అందుకు తగ్గట్టుగా వసూళ్లు మాత్రం లక్ష్యాలను చేరుకోలేదు. దేశ స్థూల ప్రభుత్వ రుణాలు 2020లో జీడీపీలో 88 శాతం ఉండగా, ఇప్పుడు 82 శాతానికి తగ్గాయి. అయినప్పటికీ ఆందోళనకరమైన పరిస్థితి అని చెప్పక తప్పదు. ముఖ్యంగా సంక్షేమం, మౌలిక వసతుల విస్తరణ కోసం దేశీయ రుణాలపైనే ప్రభుత్వం ఎక్కువగా ఆధారపడుతున్నది. వడ్డీ వ్యయాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. ఆదాయం-జీడీపీ నిష్పత్తి అత్యల్పంగా ఉండటం భారతదేశం భవిష్యత్తులో ఆర్థికపరమైన ప్రమాదాలకు గురిచేస్తుంది. ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ, డిజిటలైజేషన్, లేబర్ కోడ్‌లు వంటి సంస్కరణ ప్రయత్నాలు జరిగాయి. కానీ, నెమ్మదిగా అమలు చేయడం, బ్యూరోక్రాటిక్ ప్రతిబంధకాలు, మారుతున్న రాజకీయ పరిస్థితుల వల్ల కొన్నిసార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. వృద్ధిని క్రమశిక్షణతో సమతుల్యం చేస్తూ ఆర్థిక బలోపేతానికి భారతదేశం కట్టుబడి ఉందని 2025-26 బడ్జెట్ స్పష్టం చేసింది. అయితే, దీన్ని కొనసాగించేందుకు ఆదాయ స్థాయిలు, ఉత్పాదకత వేగంగా వృద్ధి చెందాలి.



# గురుకులాలపై ఇంత దిగజారుడు విమర్శలా

**600 కోట్ల గుడ్ల అవినీతిపై**

**ఆధారాలు చూపగలరా**

**టెండర్ ప్రక్రియపూర్తి కాకుండానే**

**మాట్లాడితే ఎలా**

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై**

**మండిపడ్డ అడ్లూరి**

**జగిత్యాల,**

గురుకులాలకు కోడిగుడ్ల సరఫరా చేసేందుకు జరిగిన టెండర్లలో రూ.600 కోట్ల అవినీతి జరిగిందంటూ బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపడ్డారు. జగిత్యాల మెడికల్ కళాశాల అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ..కోడిగుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్ పక్రియ జరుగుతోందని, టెండర్ పక్రియలో ఉండగా రూ.600 కోట్ల అవినీతి ఎలా జరిగిందో స్పష్టం చేయాలని నిలదీశారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక మాట్లాడితే సహించేది లేదన్నారు. గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేసి బిఎస్‌పి నేతగా గురుకులాల విషయంలో, పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఎన్ని విమర్శలు చేశారో గుర్తుచేసుకోవాలని హితవు పలికారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజైనా కెసిఆర్, మంత్రులు గురుకులాలకు వెళ్లి విద్యార్థుల కష్ట సుఖాలను తెలుసుకునే ప్రయత్నం చేశారా, వారితో కలిసి ఏనాడైనా భోజనం చేశారా అని నిలదీశారు. గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఎందుకు అవుతుందనే విషయంపై లోతుగా విచారణ చేపట్టి అల్యూమినియం పాత్రల వల్లే జరుగుతుందని గుర్తించామని అన్నారు. వాటి స్థానంలో రూ.7 కోట్లు- వెచ్చించి స్టీల్ వంట పాత్రలను అందించామని అన్నారు. గురుకులాలకు గత ప్రభుత్వం బకాయి పడ్డ రూ.400 కోట్లు- తమ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. బకాయి లేనివి లేకుండా చేసేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గురుకులాల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. జిఓ 17 గురించి పూర్తి అవగాహన లేని ప్రవీణ్‌కుమార్ అవినీతి జరిగిందంటూ మాట్లాడటం చూస్తే ఆశ్చర్యం వేస్తోందని అన్నారు. ఆయనతో మాట్లాడించిన వారు కూడా వాస్తవాలు తెలుసుకోవాలని చురకలంటించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మైనారిటీ- విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించాలనే గొప్ప సంకల్పంతో తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిందని అన్నారు. రూ.200 కోట్లతో 25 ఎకరాల స్థలంలో అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించేందుకు -టె-ండర్ పక్రియ చేపడుతున్నట్లు- తెలిపారు. తమది సంక్షేమ ప్రభుత్వమని, సంక్షేమ శాఖ మంత్రిగా గురుకులాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు- పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎంఎల్ఎ డాక్టర్ సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గాజెంగి నందయ్య, ఒరుగల శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# ఖజానా దొంగల పట్టివేత

**మొత్తం ఆరుగురిని పట్టుకున్నట్లు సమాచారం**

**హైదరాబాద్,**

చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో దొంగతన చేసిన దోపిడీ దొంగలను పోలీసులు పట్టు-కున్నట్లు- సమాచారం. పటాన్ చెరువు సర్వీసు రోడ్ వెళ్తున్న ముగ్గురు దొంగలను పట్టుకున్నారు. సంగారెడ్డి సమీపంలో మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖజానా జ్యువెలరీ షాపులో అభరణాలను ఆరుగురు దొంగలు ఎత్తుకొని రెండు బైక్ లపై పారిపోతుండగా పోలీసులు పట్టు-కున్నారు. ముఖానికి మాస్కు, తలపై క్యాపు, చేతులకు గ్లౌజులు వేసుకొని వెళ్తుండగా పోలీసులు పట్టు-కున్నారు. దొంగతనం చేసిన బైక్ లనే దోపిడీకి వాడినట్లు-గా పోలీసులు గుర్తించారు. మంగళవారు పది గంటల సమయంలో చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో (ఔరశశిశ ఓ।÷ఔ్గ÷్గ।÷సా) దొంగలు తుపాకులతో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తుపాకులతో సిబ్బందిని బెదిరించి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే.

# బైక్‌ను తప్పించబోయి బోల్తాపడ్డ స్కూల్ బస్సు

**నాగర్ కర్నూల్,**

నాగర్ కర్నూల్ జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. ఓ బైక్ ను తప్పించబోయి స్కూల్ బస్సు బోల్తా పడింది. ఈ ఘటన గన్యాగుల గ్రామ శివారులో చోటు-చేసుకుంది. బుధవారం ఉదయం పెద్దకొత్తపల్లి ఆల్ సెంట్స్ మోడల్ స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకుని తీసుకెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించే క్రమంలో బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాద సమయంలో పొలంలో వారి నాట్లు- వేస్తున్న కూలీలు వెంటనే స్పందించి.. బస్సులో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా.. మిగతా వారందరూ క్షేమంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 20 మంది విద్యార్థులు ఉన్నారు.

# భారీ వర్షాలకు కట్టలేరు చెక్‌డ్యామ్‌పై వరద ఉధృతి

**ఖమ్మం,**

జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఎర్రుపాలెం మండలం కట్టలేరు చెక్ డ్యాంపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. అదేవిధంగా మధిర- వైరా ప్రధాన రహదారిపై కృష్ణాపురం వద్ద పాలవాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. మరోవైపు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న మధిర మండలం చిలుకూరు సమీపంలోని కూడలి వద్ద వైరా నది, కట్టలేరు కలిసే సంగమ ప్రాంతంలో వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. దీంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు

# నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

**హైదరాబాద్,**

దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత పెంచేందుకు బిజెపి చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు- ఆ పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనోహర్ రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఇదిలాఉండగా గురువారం ఉదయం 10.30 గంటలకు నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇతర ముఖ్య నాయకులూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 4-0 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకాలు ఎగుర వేసేందుకు ఏర్పాట్లు- చేశామని ఆయన చెప్పారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు రోజులుగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయని ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటు-న్నారని ఆయన తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి దేశ భక్తిని చాటాలని మనోహర్ రెడ్డి కోరారు. ప్రధాని నరేంద్ర మోడి పిలుపుతో ప్రజల మధ్య జాతీయ ఐక్యతను చాటే ఘనత దక్కిందన్నారు.

# పేలకు వైద్యం అందించాలన్నదే అమ్మ కోరిక

**అలా మొదలయ్యిందే**

**బసవతారకం ఆస్పత్రి**

**అమరావతిలో ఆస్పత్రికి**

**బాలయ్య శంకుస్థాపన**

**అమరావతి**

పేదవారికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యం అందించడం తన తల్లి కోరిక అని హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ అన్నారు. అదే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిగా సేవలందిస్తోందని ఆయన చెప్పారు. లాభాపేక్ష లేని ఈ ఆసుపత్రి.. దాతల సహకారంతో నడుస్తుందన్నారు. అమరావతిలో బసవతారం క్యాన్సర్ ఆసుపత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందన్నారు. అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అంధకార పరిస్థితులు ఏర్పాడ్డాయన్నారు. దీంతో ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టలేకపోయినట్లు- చెప్పారు. ప్రస్తుతం ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు చేపట్టామన్నారు. వర్షం రూపంలో భగవంతుడు కూడా ఆశీస్సులు కురిపించాడని ఆనందం వ్యక్తంచేశారు. రాజధాని పరిధిలోని తుళ్లూరులో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ హాజరయ్యారు. తొలుత ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణకు ఆయన పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం బాలయ్యతో కలిసి పూజా కార్యక్రమంలో మోహనకృష్ణ పాల్గొన్నారు.

గోల్కొండ కోటను సందర్శించిన సిఎస్

# పంద్రాగస్ట్ ఏర్పాట్లపై సమీక్ష

**హైదరాబాద్,**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గోల్కొండ కోట్ ముస్తాబు అవుతోంది. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగే గోల్కొండ కోటలో నేడు జరిగిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌నురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు పరిశీలించారు. అధికారులతో కలసి ఆయన బుధవారం గోల్కొండకోటను సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

# కడెం జలాశయానికి భారీగా వరద

**నిర్మల్,**

జిల్లాలోని కడెం జలాశయానికి భారీగా వరద నీరు చేరుతోంది. అధికారులు అప్రమత్తమై రెండు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 695.300 అడుగులకు చేరింది. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఎగువన కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నీటి విడుదల మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.

# దివ్యాంగుడి చోరీ యాత్రలు

**కదులుతున్న రైళ్లల్లో బ్యాగుల్లో చోరీ**

**అరెస్ట్ చేసిన నెల్లూరు రైల్వే పోలీసులు**

**నెల్లూరు,**

దివ్యాంగుడే..కానీ చేసేది మాత్రం దొంగతనం..రైళ్లలో నిద్రిస్తున్న ప్రయాణికులే అతడి టార్గెట్..రాత్రివేళ్లలో ఏసీ బోగీల్లోకి ప్రవేశించి తన చోరీకళ ప్రదర్శిస్తాడు. చాకచాక్యంగా బ్యాగుల్లోంచి విలువైన వస్తువులు మాయం చేస్తాడు. తెలుగు రాష్ట్రాల్లో కదులుతున్న రైళ్లలో లక్షల సొత్తు కాజేసిన కేటుగాడు. దివ్యాంగుడిగా టికెట్టు- తీసుకొని దర్జాగా చోరీలు చేస్తున్న అంతర్ రాష్ట్ర గజదొంగను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. కదులుతున్న రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర గజదొంగను నెల్లూరు రైల్వే పోలీసులు పట్టుకున్నారు. రైల్వే డీఎస్పీ వివరాల ప్రకారం..నెల్లూరు, గూడూరు, కావలి సహా పలు రైల్వే స్టేషన్ల పరిధిలో జరిగిన రైలు దొంగతనాల కేసుల దర్యాప్తులో భాగంగా పోలీసులు జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని ప్రశ్నించగా అతను పాత నేరస్తుడని, గతంలో హైదరాబాద్, విజయవాడ, కర్నూలు, నంద్యాల, తిరుపతి రైల్వే స్టేషన్లలో జరిగిన 10కి పైగా కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు- బయటపడింది. అతని దగ్గర నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లు, 143 గ్రాముల బంగారం మొత్తం సుమారు రూ. 12 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. దివ్యాంగుడిగా రైల్వే టికెట్ తీసుకుని రాత్రి వేళల్లో ఏసీ బోగీల్లోకి ప్రవేశించి నిద్రలో ఉన్న ప్రయాణికుల బ్యాగులు, విలువైన వస్తువులను అపహరించడం ఈ దొంగస్టయిల్. అని డీఎస్పీ వెల్లడించారు.

# రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా చేపల ఉత్పత్తి

**దేశీయ మార్కెట్ బలోపేతం కోసం కృషి**

ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి భేటీలో అచ్చన్నాయుడు

అమరావతి,ఆగస్ట్13(ఆర్ఎన్ఎ): రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా రూ. 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రణాళికలు రూపొదించినట్లు- మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఇది రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధి, సుస్థిరమైన అక్వాకల్చర్, రైతుల ఆదాయ పెంపు, దేశీయ మార్కెట్ బలోపేతం వంటి లక్ష్యాలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రొయ్యల రైతులకు కూటమి ప్రభుత్వం నుండి సంపూర్ణ మద్దతు, ధరల స్థిరీకరణ ఉటు-ందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ- తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# ఆసియా కప్‌లో గిల్‌కు నో ఛాన్స్?!

2025 ఆసియా కప్?కు సమయం దగ్గరపడుతోంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభమై, 28న ఫైనల్?తో ముగుస్తుంది. ఈ టోర్నీకి యూఏఈ వేదిక కానుంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు సెలక్టర్లకు సైతం జట్టు ఎంపిక సవాల్?గా మారనుంది. దీంతో జట్టు ఎలా ఉండనుంది? ఎవరెవరు చోటు దక్కించుకోనున్నారు? అవేవి ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ఆసియా కప్?కు టీమ్ఇండియా జట్టును ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్?లో చోటు దక్కకపోవచ్చని క్రీడా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇటీవల ముగిసిన అండర్సన్- తెందుల్కర్ సిరీస్?లో ఇంగ్లాండ్?పై గిల్ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్?లో అతడే టాప్ స్కోరర్. నాలుగు సెంచరీలు సహా 754 పరుగులు చేశాడు. అటు రోహిత్ రిటైర్మెంట్ తర్వాత కెప్టెన్? నియమితుడైన గిల్, సారథిగానూ ఆకట్టుకున్నాడు. అలా బ్యాటర్?గా, కెప్టెన్?గా రాణించినా గిల్?కు ఆసియాకప్‌లో మాత్రం ఆడే అవకాశం దక్కకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం టీమ్ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్. అతడి సారథ్యంలో గత కొన్ని సిరీస్?ల్లో టీమ్ఇండియా రాణిస్తోంది. అందుకే టీ20 జట్టులో ప్రయోగాలు చేయడానికి



బీసీసీఐ సెలెక్టర్లు మొగ్గు చూపడం లేదట. టీ20ల్లో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ రాణిస్తున్నారు. ఈ జోడీ అద్భుత ఆరంభాలు అందిస్తుంది.అందుకే ఓపెనింగ్ జోడీని సెలెక్టర్లు మార్చే సాహసం చేయడం లేదని తెలుస్తోంది. మిడిలార్డర్ కూడా పటిష్ఠంగానే ఉంది. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకు సింగ్? ఉన్నారు. దీంతో మిడిలార్డర్?లో కూడా పోటీ తీవ్రంగా ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్ పేరును ఆసియా కప్? జట్టుకు పరిశీలించకపోవచ్చు! గిల్?తోపాటు యశస్వీ జైస్వాల్‌కు కూడా మొండి చెయ్యి ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అతడిని ప్రస్తుతం రెడ్ బాల్ క్రికెట్ మీద ఎక్కువ దృష్టి పెట్టమని సెలెక్టర్లు సూచించినట్లు ప్రచారం సాగుతోంది. అలాగే శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌కు కూడా ఈ ఆసియా కప్? జట్టులో స్థానం దక్కకపోవచ్చు. కానీ ఈ జట్టు కూర్పుపై క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే!ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్?లో సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్?తోనే భారత్ జర్నీ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్?కు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికకానుంది. తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో హై వోల్టేజ్ మ్యాచ్ ఉంది. ఇక సెప్టెంబర్ 19న అబుదాబిలోని షేక్ జాయెద్




క్రికెట్ స్టేడియంలో ఒమన్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది టీమ్ఇండియా. 2026 టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్‌ను పొట్టి ఫార్మాట్‌లోనే నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. 2023లో వన్డే ఫార్మాట్?లో జరిగిన ఈ టోర్నీ ఈసారి టీ20 ఫార్మాట్లో అలరించనుంది. దీంతో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇందులో ఆడే ఛాన్స్ లేదు.

# చెన్నై సూపర్ కింగ్స్ పై అశ్విన్ ఆరోపణలు

స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన ఆరోపణలను 'అసత్యం' అని చెన్నై సూపర్ కింగ్స్ కొట్టిపారేసింది. %ఖూా% 2025లో డెవాల్డ్ బ్రెవిస్‌ను సంతకం చేయడానికి %జూఖ% ఫ్రాంచైజీ సీక్రెట్‌గా ఎక్కువ డబ్బులు ఇచ్చిందని అశ్విన్ సంచలన ఆరోపణలు చేశాడు. వాస్తవానికి, చెన్నై జట్టుకు గుర్జపనీత్ సింగ్ స్థానంలో ప్లేయర్ కావాలి, అతని స్థానంలో గత




సీజన్‌లో డెవాల్డ్ బ్రెవిస్ ను సీఎస్కే తీసుకుంది. చాలా జట్లు ఈ యువ దక్షిణాఫ్రికా బ్యాటర్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవాలని కోరుకున్నాయి. కానీ చెన్నై సూపర్ కింగ్స్ ఎక్కువ డబ్బులు ఆఫర్ చేసి సఫారీ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకుందని అశ్విన్ ఆరోపించాడు. దీనిని సోషల్ మీడియాలో 'మోసపూరిత ఒప్పందం' అని కూడా పేర్కొన్నాడు. అశ్విన్ చేసిన ఆరోపణలను తప్పు అని చెన్నై సూపర్ కింగ్స్ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా తేల్చింది. %శ%లో పోస్ట్ చేస్తూ, %జూఖ% ఫ్రాంచైజీ ఇలా రాసుకొచ్చింది. "డెవాల్డ్ బ్రెవిస్ %ఖూా% ప్లేయర్ రెగ్యులేషన్స్ 2025-2027, క్లాజ్ 6.6 ప్రకారం రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా అగ్రిమెంట్ చేసుకున్నాడు. దాంతో బ్రెవిస్‌ను నిబంధనలను అనుసరించి సంతకం చేశారని ఫ్రాంచైజీ నిర్ధారించింది." 2025లో జట్టు డెవాల్డ్ బ్రెవిస్‌ను 2.2 కోట్ల రూపాయలకు తమ జట్టులో చేర్చుకుంది. గుర్జపనీత్ సింగ్‌ను వేలంలో కొనుగోలు చేసిన మొత్తం సైతం ఇదే. %ఖూా%లో రీప్లేస్‌మెంట్ నిబంధనల ప్రకారం, గాయపడిన ఆటగాడికి బదులుగా వేలంలో కొనుగోలు చేసిన దానికంటే ఎక్కువ మొత్తం ఏ ప్లేయర్‌కు ఇవ్వకూడదు. అదే సమయంలో, ఒక ఆటగాడిని సీజన్ మధ్యలో రీప్లేస్‌మెంట్‌గా తీసుకువచ్చినా, జట్టు మిగిలిన మ్యాచ్‌ల ప్రకారం ఆటగాడికి లభించే మొత్తంలో కోత విధించనున్నారని తెలిసిందే. తన యూట్యూబ్ ఛానెల్‌లో రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ, " %ఖూా% 2025 రెండవ భాగం చాలా బాగుంది. డెవాల్డ్ బ్రెవిస్ కోసం 2-3 జట్లు ప్రయత్నించాయి. కానీ వారు ఎక్కువ డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. దాంతో రంగంలోకి దిగిన %జూఖ% బ్రెవిస్‌తో సంతకం చేసుకుంది. బ్రెవిస్ డిమాండ్ ఏమిటంటే, 'నేను ఇప్పుడు జట్టులో చేరి బాగా ఆడుతున్నాను, కాబట్టి నాకు మరింత డిమాండ్



పెరిగింది. అందువల్ల, నాకు డిమాండ్ తగ్గట్లుగా డబ్బు ఇవ్వాలి.' అని కోరాడు. యువ ఆటగాడితో బేరసారాలు చేసిన మాజీ ఛాంపియన్ సీఎస్కే డేవాల్డ్ బ్రేవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవడంలో విజయం సాధించింది. దాని ఫలితంగా %జూఖ% జట్టు బ్రెవిస్ రూపంలో ఒక బెస్ట్ ప్లేయర్‌ను పొందింది. కానీ రూల్స్ విరుద్ధంగా అతడికి రీప్లేస్‌మెంట్ అయిన ఆటగాడికి ఇచ్చే దాని కంటే సీఎస్కే ఎక్కువ చెల్లించి రూల్స్ బ్రేక్ చేసింది. బెస్ట్ ప్లేయర్‌ను సైతం దక్కించుకోవడంలో సఫలమైందని' అశ్విన్ పేర్కొన్నాడు. అయితే అశ్విన్ నిరాధార ఆరోపణలు చేశాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ ఘాటుగా స్పందించింది.

# 10 ఫోర్లు, 4 సిక్సర్లతో విధ్వంసం

కరేబియన్ గడ్డపై పాకిస్తాన్ బౌలర్లను ఉతికి ఆరేశాడు ఓ ఆస్ట్రేలియా వికెట్ కీపర్, బ్యాటర్. అదిరిపోయే హాఫ్ సెంచరీ చేయడమే కాదు.. తన జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ ఆటగాడు వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హెూప్‌తో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పడమే కాదు.. ఇంకా 16 బంతులు మిగిలి ఉండగానే టోర్నమెంట్‌లో తన జట్టుకు తొలి విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సీపీఎల్ 2025లో రెండో మ్యాచ్‌ను కేవలం 59 బంతుల్లో 114 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. ఈ సమయంలో ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బెన్ మెక్‌డెర్మాట్ 10 ఫోర్లు, 4 సిక్సర్లతో అద్భుతమైన అర్ధ సెంచరీ సాధించాడు. వెస్టిండీస్ కెప్టెన్ కూడా అజేయంగా అర్ధ సెంచరీ సాధించడం విశేషం. రెండవ మ్యాచ్ సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్, గయానా అమెజాన్ వారియర్స్ మధ్య



జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఆంద్రీ ఫ్లెచర్ జట్టు తరపున అద్భుతంగా బ్యాటింగ్ చేసి 41 బంతుల్లో 60 పరుగులు చేశాడు. ఫ్లెచర్ తన ఇన్నింగ్స్‌లో ఒక ఫోర్, ఐదు సిక్సర్లు బాదాడు. అతడితో పాటు యువ ఆటగాడు జైద్ గల్లీ 24 పరుగులు సాధించాడు. అమెజాన్ వారియర్స్ తరపున ఆల్ రౌండర్ డ్వేన్ ప్రిటోరియస్ నాలుగు ఓవర్లలో 43 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టగా.. ఇమ్రాన్ తాహిర్ రెండు వికెట్లు తీశాడు. బెన్ మెక్‌డెర్మాట్ ఈ 153 పరుగుల లక్ష్యాన్ని అత్యంత ఈజీగా కానిచ్చేశాడు. ఐదు వికెట్ల తేడాతో తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అమెజాన్ వారియర్స్ తొలి వికెట్‌ను ముందుగానే కోల్పోయింది. కానీ ఆ తర్వాత బెన్ మెక్‌డెర్మాట్, షాయ్ హెూప్‌తో కలిసి రెండో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ భాగస్వామ్యంలో మెక్‌డెర్మాట్ 39 బంతుల్లో 75 పరుగులు చేసి భీకర ఇన్నింగ్స్ ఆడాడు. తన ఇన్నింగ్స్‌లో అమెజాన్ వారియర్స్ బౌలర్లలో ఎవరినీ వదిలిపెట్టలేదు. అలాగే ఈ ఇన్నింగ్స్‌లో డాషింగ్ బ్యాట్స్‌మెన్.. పాకిస్తాన్‌కు చెందిన అబ్బాస్ అఫ్రిది వేసిన ఒకే ఓవర్‌లో 21 పరుగులు చేశాడు. దీనితో పాటు అతడు నసీమ్ షాను బౌండరీలతో వెల్‌కమ్ చెప్పాడు. బెన్ మెక్‌డెర్మాట్ మాత్రమే కాదు.. షాయ్ హెూప్ 56 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. అతడు తన ఇన్నింగ్స్‌లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. మెక్‌డెర్మాట్ వికెట్ పడిన తర్వాత కూడా.. ఓ ఎండ్‌లో హెూప్ వేగంగా పరుగులు రాబట్టాడు. తన జట్టును 16 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించాడు. ఆపై ఆల్ రౌండర్ మొయిన్ అలీ 19 పరుగులు చేసి అవుటయ్యాడు. సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ఆ జట్టు తరఫున అబ్బాస్ అఫ్రిది రెండు ఓవర్లలో 24 పరుగులకు రెండు వికెట్లు పడగొట్టగా.. నసీమ్ షా, ఫజల్హాక్ ఫరూఖీ, వకార్ సలాంఖేల్ చెరో వికెట్ తీశారు. ప్రారంభ ఓవర్లలో సెయింట్ కిట్స్ బౌలర్ నసీమ్ షా వేసిన ఓవర్‌లో బెన్ మెక్‌డెర్మాట్ క్యాచ్‌ను వదిలేశారు. ఆ సమయంలో అతడు 32 పరుగులు చేశాడు. ఆపై ఎవ్వరికీ ఛాన్స్ ఇవ్వకుండా బౌండరీల వర్షం కురిపించాడు.



# రింకూ సింగ్ సూపర్ సెంచరీ

2025 ఆసియా కప్ టోర్నమెంట్ ముంగిట టీమ్ఇండియా ఫ్యాన్స్?కు అదిరే న్యూస్. ఆల్?రౌండర్ రింకూ సింగ్ సూపర్ సెంచరీతో రఫ్ఫాడించాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. రింకూ సూపర్ సెంచరీతో తన జట్టుకు విజయం కట్టబెట్టాడు. ప్రస్తుతం రింకూ ఇన్నింగ్స్? వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.రింకూ సింగ్ ప్రస్తుతం యూపీ టీ20 లీగ్?లో ఆడుతున్నాడు. ఈ టోర్నీలో రింకూ మేరట్ మావెరిక్స్ జట్టుకు ప్రాతనిధ్యం వహిస్తున్నాడు. తాజాగా గోరఖ్?పుర్?తో లఖ్?నవూ స్టేడియంలో జరిగిన మ్యాచ్?లో రింకూ శతకం బాది ఔరా అనిపించాడు. 168 పరుగుల ఛేదనలో 48 బంతుల్లోనే అజేయంగా 108 పరుగులు బాది మరో 7 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించాడు. ఈ ఇన్నింగ్స్?లో 8 సిక్స్?లు, 7 ఫోర్లు ఉండడం విశేషం. అయితే మేరట్ 168 పరుగుల ఛేదనలో 38 రన్స్?కే 4 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రింకూ గోరఖ్?పుర్ జట్టు బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఫోర్లు, సిక్సర్లతో మైదానాన్ని ఊపేశాడు. ఈ క్రమంలోనే వాసు వాట్స్ బౌలింగ్?లో వరుసగా మూడు సిక్సర్లు బాది అదరగొట్టాడు. దీంతో 45 బంతుల్లోనే రింకూ శతకం పూర్తి చేశాడు. కాగా, రీసెంట్?గా బీసీసీఐ ప్రకటించిన ఆసియా కప్ టోర్నీకి రింకూ సింగ్ ఎంపికయ్యాడు. భారత క్రికెట్ జట్టులోని 15 మంది సభ్యుల




బృందంలో రింకూకు చోటు దక్కింది. అయితే శ్రేయస్ అయ్యర్ లాంటి ఆటగాడిని వదిలిపెట్టి, రింకూను ఎంపిక చేయడంపై విమర్శలు వచ్చాయి. అతడు 2025 ఐపీఎల్?లో ఆకట్టుకోలేదని, అదే టోర్నీలో అయ్యర్ 500ం పరుగులు చేశాడని నెటిజన్లు విమర్శలు చేశారు. అయితే ఆ విమర్శలను రింకూ తన తాజా ఇన్నింగ్స్?తో తిప్పికొట్టాడు. తన తుఫాన్ సెంచరీతోనే అన్నింటికీ సమాధానం ఇచ్చాడు. వచ్చే నెల 09న ఆసియా కప్ టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో రింకూ సెంచరీతో రాణించడం భారత్?కు కలిసొచ్చే అంశం. ప్రస్తుతం అతడు యూపీ లీగ్?లో ఆడుతున్నాడు. ఇది రింకూకు ప్రాక్టీస్?గానూ ఉపయోగపడుతుంది. అతడు ఇదే ఫామ్ కొనసాగిస్తే, భారత్?కు భారీ స్కోర్లు ఖాయం. ఈ టోర్నీలో టీమ్ఇండియా తొలి మ్యాచ్? సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఆ తర్వాత 14న పాకిస్థాన్, 19న ఒమన్?తో తలపడనుంది.



# ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మూడుసార్లు తలపడే అవకాశం

ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఆసియా కప్ కోసం భారత్ కూడా టీమ్ ఇండియాను ప్రకటించింది. అయితే ఈసారి భారత్, పాకిస్తాన్ మధ్య అతిపెద్ద మ్యాచ్ చూడవచ్చు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది మొదటి క్రికెట్ మ్యాచ్. ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు మూడుసార్లు తలపడే అవకాశం ఉంది. ఆసియా కప్‌లో టీమ్ ఇండియా తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్టుతో ఆడనుంది. అదే సమయంలో పాకిస్తాన్ తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 12న ఒమాన్‌తో ఆడనుంది. అయితే, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌పై అందరి దృష్టి




ఉంటుంది, ఎందుకంటే ఈ రోజున భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మొదటి క్రికెట్ మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్ దుబాయ్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం, భారత్-పాక్ మధ్య ఈ మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఆసియా కప్‌లో జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ %ూ%లో భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ ఉన్నాయి. గ్రూప్ %దీ%లో ఆఫ్ఘనిస్తాన్,



శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్ చైనా ఉన్నాయి. ఈ రెండు గ్రూపుల నుంచి 2-2 జట్లు సూపర్ 4కి చేరుకుంటాయి. గ్రూప్ %ూ% నుంచి భారత్, పాకిస్తాన్ అర్హత సాధిస్తే, సూపర్-4లో



మరోసారి రెండు జట్ల మధ్య పోటీని చూడవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య ఈ మ్యాచ్ దుబాయ్ లేదా అబుదాబిలో ఆడవచ్చు, ఇది భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.సూపర్-4లో మెరుగైన ప్రదర్శన తర్వాత, ఫైనల్‌కు భారత్, పాకిస్తాన్ జట్లు అర్హత సాధిస్తే, ఆసియా కప్ 2025లోనే ఈ రెండు జట్ల మధ్య మూడోసారి పోటీని చూడవచ్చు. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ ఫైనల్ మ్యాచ్ కూడా సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

# అరుదైన రికార్డ్‌ను అందుకున్న మాథ్యూ బ్రీట్జ్‌కే

సౌతాఫ్రికా బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్‌కే చరిత్ర సృష్టించాడు. 54 ఏళ్ల వన్డే క్రికెట్ చరిత్రలోనే మరే ఆటగాడు సాధించిన అరుదైన రికార్డ్‌ను అందుకున్నాడు. అరంగేట్రం నుంచి వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో 50ం స్కోర్లు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో రెండో వన్డేల మాథ్యూ బ్రీట్జ్‌కే 78 బంతుల్లో 88 పరుగులు చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో అతను టీమిండియా మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. సిద్ధూ కూడా తన కెరీర్‌ను నాలుగు హాఫ్ సెంచరీలతో ప్రారంభించాడు. అయితే అందుకు అతను ఐదు మ్యాచ్‌లు తీసుకున్నాడు. ఇందులో ఒక మ్యాచ్‌లో సిద్ధూ బ్యాటింగ్ చేయలేదు. ఇన్నాళ్లకు మాథ్యూ బ్రీట్జ్‌కే వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో 50 ప్లస్ స్కోర్లు చేశాడు. న్యూజిలాండ్‌తో అరంగేట్ర మ్యాచ్‌లోనే 150(148) సెంచరీ బాదిన బ్రీట్జ్‌కే.. పాకిస్థాన్‌పై(84 బంతుల్లో 83), ఆస్ట్రేలియాపై 56






బంతుల్లో 57, 78 బంతుల్లో 88 పరుగులు చేసి ఈ రికార్డ్ అందుకున్నాడు.ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 84 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 49.1 ఓవర్లలో 277 పరుగులు చేసింది. మాథ్యూ బ్రీట్జ్‌కే(78 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 88), ట్రిస్టన్ స్టబ్స్(87 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 74)హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా(3/63) మూడు వికెట్లు తీయగా.. నాథన్ ఎల్లిస్(2/46), మార్నస్ లబుషేన్(2/19) రెండేసి వికెట్లు పడగొట్టారు. జోష్ హాజెల్ వుడ్ ఓ వికెట్ తీసాడు. అనంతరం ఆస్ట్రేలియా 37.4 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. జోష్ ఇంగ్లిస్(74 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 87) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(5/42) ఐదు వికెట్లు తీయగా.. నంద్రే బర్గర్(2/23), సేనరన్ ముత్తుసామీ(2/30) రెండేసి వికెట్లు పడగొట్టాడు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక






# పరేడ్‌లో జంటగా కనిపించిన విజయ్ దేవరకొండ- రష్మిక.

అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన 43వ వార్షిక ఇండియా డే పరేడ్ గ్రాండ్‌గా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి సంవత్సరం ఈ పరేడ్‌ను నిర్వహిస్తూ వస్తుంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన "ఇండియా డే పరేడ్" అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు, విదేశీ స్నేహితులు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి 2025 సంవత్సరానికి గాను "గ్రాండ్ మార్షల్స్"గా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# అర్జున్ చక్రవర్తి విన్యాసాలు

విజయ రామరాజు టైటిల్‌రోల్ చేసిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకుడు. శ్రీని గుబ్బల నిర్మాత. విడుదలకు ముందే 46 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఆదివారం 'అర్జున్ చక్రవర్తి' యాంథమ్‌ని మేకర్స్ విడుదల చేశారు. విక్రాంత్ రుద్రా రాసిన ఈ పాటను విఘ్నేష్ భాస్కరన్ స్వరపరిచారు. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్, విఘ్నేష్ పాయ్ కలిసి ఆలపించారు. విజయరామరాజు ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవుతున్న విజువల్స్, వండర్‌ఫుల్ లొకేషన్స్ ఈ పాటలో చూడొచ్చు. హర్షరోషన్, అజయ్, అజయ్‌ఘోష్, దయానంద్‌రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీష్ చీకాటి.






# రాజాసాబ్ కోసం నిధి ప్రార్ధన


సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ప్రభాస్ 'ది రాజాసాబ్' ముందు వరుసలో ఉంటుంది. మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా అద్భుతం త్వరలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్న విషయం తెలిసిందే. నిధి అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆమె పాత్రకు చెందిన స్పెషల్ పోస్టర్‌ని మేకర్స్ ఆదివారం విడుదల చేశారు.





# 45ఏండ్ల తర్వాత తెలుగులో?

బాలీవుడ్ అగ్ర నటుడు అనిల్‌కపూర్ తన కెరీర్ ప్రారంభంలో తెలుగులో నటించారు. ఆ సినిమా పేరు 'వంశవృక్షం'. దర్శకుడు బాపు. మళ్లీ ఇన్నాళ్లకు తెలుగులో ఆయన నటించనున్నట్టు విశ్వసనీయ సమాచారం. తమిళ హీరో సూర్య కథానాయకుడిగా, టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. సితార ఎంటైర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ సినిమాలోనే అనిల్‌కపూర్ కీలకమైన పాత్ర పోషిస్తున్నారట. వెంకీ అట్లూరి ఇప్పటివరకూ రాసిన స్క్రిప్టులన్నింటిలో ఈ స్క్రిప్ట్ చాలా బాగా వచ్చిందని ఇన్‌సైడ్ టాక్. మమితాబైజు కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి జి.వి.ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాకు చెందిన మరిన్ని అప్‌డేట్స్ త్వరలో రానున్నాయి.



# మన చరిత్రలో హలగలి ఓ అధ్యాయం..

డాలీ ధనంజయ, సప్తమిగౌడ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హిస్టారికల్ ప్రాజెక్ట్ 'హలగలి'. సుఖేష్ నాయక్ దర్శకుడు. కళ్యాణచక్రవర్తి ధూళిపల్ల నిర్మాత. రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతున్నది. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఈ సినిమా గ్లింప్స్‌ని లాంచ్ చేశారు. ధనంజయ కమాండింగ్ అవతార్‌ని ఈ గ్లింప్స్ ప్రజెంట్ చేసింది. 'ఇది ఎవరికీ తెలియని కథ. 'హలగలి' అంటే కర్ణాటకలో గ్రేట్ ఎమోషన్. ఓ గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా అవుతుంది.' అని డాలీ ధనంజయ చెప్పారు. ఇది మన నేల కథ అని, చాలా బిగ్‌స్కేల్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమాలో నటించడం అదృష్టంగా భావిస్తున్నానని కథానాయిక సప్తమి గౌడ్ అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'డైరెక్టర్ సుఖేష్ పాషన్‌తో ఈ సినిమా చేస్తున్నారు, 'హలగలి' చరిత్రలో ఒక అధ్యాయం. బ్రిటిష్‌కి వ్యతిరేకంగా వారు చేసిన పోరాటం చిరస్మరణీయం. ఒక పార్ట్‌లో చెప్పాల్సిన కథ కాదిది. కర్ణాటక పదవ తరగతి పాంత్యాశంలో దీనిపై పాఠం ఉంది. దీనిపై రీసెర్చ్ చేస్తే గూజ్‌బంప్స్ వచ్చాయి. అంతగొప్ప కథ. అందుకే రెండు భాగాలుగా తీస్తున్నాం.' అని తెలిపారు. 40శాతం చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని దర్శకుడు పేర్కొన్నారు.

# 8వ వేతన సంఘంతో సిరాజ్ జీతం ఎంత?

భారత క్రికెట్ జట్టు ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీ సిరీస్‌ను డ్రా చేసుకుంది. భారత జట్టును ఓటమి అంచునుంచి విజయాలకు చేర్చిన కీలక ఆటగాళ్లలో హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ సిరాజ్ ఒకడు. ఈ ఫాస్ట్ బౌలర్ సిరీస్ ఆసాంతం అద్భుతంగా రాణించాడు. 23 వికెట్లతో సిరీస్ లో భారత్, ఇంగ్లాండ్ రెండు జట్ల నుంచి లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ముఖ్యంగా ఇండియా చివరి మ్యాచ్ రెండో ఇన్నింగ్స్ సిరాజ్ 5 వికెట్ల ప్రదర్శనతో ఇంగ్లాండ్‌ను ఓడించగలిగింది. ఇంగ్లాండ్‌పై సిరీస్ ఓటమిని తప్పించుకుని సగర్వంగా డ్రా చేసుకున్న తరువాత ఎటు చూసినా మహ్మద్ సిరాజ్ ట్రెండింగ్‌లో ఉన్నాడు. సిరాజ్ లైఫ్ స్టైల్, శాలరీ, అతడి గత ప్రదర్శనలకు సంబంధించిన రికార్డులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మహ్మద్ సిరాజ్ టీమిండియాకు చేస్తున్న సేవలు గుర్తించి అతనికి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పోస్ట్ ఇచ్చింది. భారత జట్టుకు అపూర్వ విజయాలలో కీలక ఆటగాడిగా ఉన్న సిరాజ్‌కు పదవి ఇవ్వడం గౌరవంగా భావిస్తామని



సీఎం రేవంత్ రెడ్డి ఆ సమయంలో అన్నారు. బీసీఐ, ఐపీఎల్ ద్వారా సిరాజ్‌కు కోట్ల రూపాయల ప్యాకేజీ వస్తుందని అందరికీ తెలిసిందే. అయితే డీఎస్పీ ఉద్యోగం ద్వారా సిరాజ్ ఎంత జీతం తీసుకుంటున్నాడు. త్వరలో 8వ వేతన సంఘం అమలు చేస్తే, అతని జీతం ఎంత పెరుగుతుంది అని ట్రెండింగ్ అవుతోంది. తెలంగాణలో డీఎస్పీగా నెలకు 58,850 నుంచి 1,37,050 వరకు జీతం లభిస్తుంది. మహ్మద్ సిరాజ్‌కు సైతం అదే రీతిలో వేతనం అందుతుంది. దీంతో పాటు అతనికి ఇంటి అద్దె అలవెన్స్ , మెడికల్ అలవెన్స్, ట్రావెల్ అలవెన్స్, ఇతర అలవెన్సులు కూడా లభిస్తాయి. ఈ జీతం 7వ వేతన సంఘం కింద అందుకుంటున్నాడు సిరాజ్. దీనిలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57గా నిర్ణయించారు. త్వరలో దేశంలో 8వ వేతన సంఘం అమలు చేస్తే, ఫిట్‌మెంట్



ఫ్యాక్టర్ దాదాపు 2.57కి పెరగవచ్చు. దీనివల్ల సిరాజ్ వంటి డీఎస్పీ అధికారుల జీతంలో భారీగా పెరుగుదల ఉంటుంది. అప్పుడు సిరాజ్ కనీస జీతం 80,000 రూపాయల కంటే ఎక్కువ కావచ్చు. గరిష్ట వేతనం 1.85 లక్షలకు చేరుకుంటుందని సమాచారం. హైదరాబాద్ వీధుల నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు మహ్మద్ సిరాజ్. నేడు భారత జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మహ్మద్ సిరాజ్ ప్రయాణం ఒక సినిమా కథ కంటే తక్కువ కాదని అతడ్ని దగ్గర్నుంచి చూసిన వారు చెబుతారు. సిరాజ్ తండ్రి ఆటో డ్రైవర్, కాగా తల్లి సాధారణ గృహిణి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాటిని తట్టుకుని నిలబడ్డాడు. ఎంతగానో శ్రమించి అంచెలంచెలుగా ఎదిగి టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. తన బౌలింగ్ ప్రదర్శనతో జట్టులో కీలక




బౌలర్‌గా మారాడు. తాజాగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో 2 టెస్టుల్లో బుమ్రా లేకపోతే ముందుండి ఆ మ్యాచ్ లలో భారత్ జట్టుకు విజయాలు అందించాడు. కేవలం తెలంగాణ యువతకే కాదు నేడు యావత్ భారతదేశంలో యువతకు స్ఫూర్తిగా నిలిచాడు సిరాజ్.

# ఐదవ టెస్ట్‌లో సెంచరీ సాధించిన ఏకైక భారతీయ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్

టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్‌లో 3 స్థానాలు ఎగబాకాడు. అతను టాప్ 5లో చేరాడు, అతను ఇంతకు ముందు 8వ స్థానంలో ఉన్నాడు మరియు ఇప్పుడు 792 రేటింగ్‌తో ఐదవ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ ఒక స్థానం ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. నంబర్ 1 టెస్ట్ బ్యాట్స్‌మన్ కిరీటం జో రూట్ వద్దే ఉంది, అతను 5వ టెస్ట్‌లో సెంచరీ కూడా సాధించాడు. ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ 908 రేటింగ్ పాయింట్లతో టాప్ పొజిషన్ కొనసాగిస్తున్నాడు. ఇంగ్లాండ్ కే చెందిన హ్యారీ బ్రూక్ 2, కేన్ విలియమ్సన్ 3, స్టీవ్ స్మిత్ 4, యశస్వీ జైస్వాల్ 5వ స్థానాల్లో నిలిచారు. టెస్ట్‌లో నంబర్ 1 ఆల్ రౌండర్‌గా రవీంద్ర జడేజా కొనసాగుతున్నాడు. ఇంతకు ముందు 7వ స్థానంలో ఉన్న జో రూట్ ఇప్పుడు 8వ స్థానానికి పడిపోయాడు. గస్ అట్కిన్సన్ ఒక స్థానం ఎగబాకి 9వ స్థానానికి చేరుకున్నాడు. టాప్ 5 లో ఎలాంటి మార్పు లేదు. టెస్టు ఆల్ రౌండర్లలో జడేజా ఆధిపత్యం కొనసాగుతోంది. 405 రేటింగ్ పాయింట్లతో జడేజా నెంబర్ వన్ గా కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న మెహదీ హసన్ కంటే ఏకంగా 100 రేటింగ్ పాయింట్లు అధికంగా జడేజా ఖాతాలో ఉన్నాయి. బెన్ స్టోక్స్ 3, వియాన్ ముల్డర్ 4, పాట్ కమిన్స్ 5వ స్థానాల్లో ఉన్నారు.

# ఇప్పటికైనా సిరాజ్ ప్రతిభను గుర్తించాలి

### ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే ఆడించాలి

### భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్

ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయం సాధించడం వెనకాల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో తొమ్మిది వికెట్లతో చెలరేగిన సిరాజ్.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సైతం సొంతం చేసుకున్నాడు. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేసినప్పటికీ, వారిని కాదని, కీలకదశలో వికెట్లు తీసి, ఒత్తిడిని తట్టుకుని నిలబడిన అతడికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సిరాజ్ బౌలింగ్ ను చూసి ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ లోని అన్ని మ్యాచ్ లు ఆడటంతోపాటు 185కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశాడని గుర్తు చేశారు. అలాగే 23 వికెట్లు సాధించి, సిరీస్ లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. అలాంటి సిరాజ్ పై భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇన్నాళ్లుగా సిరాజ్ కు రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఇప్పటికైనా అతడి ప్రతిభను గుర్తించాలని అశ్విన్ అభిప్రాయ పడ్డాడు. ఈ సిరీస్ లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని, కీలక దశలో వికెట్లు తీసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నాడు. అతను టెస్టుల్లో నెంబర్ వన్




బౌలర్ గా మారాడని ప్రశంసించాడు. అతని కమిట్మెంట్ అద్భుతమని, ఐదు టెస్టుల్లోనూ బౌలింగ్ చేసి, అత్యధిక వికెట్లు తీశాడని ప్రశంసించాడు. అయితే వయసు పై బడుతున్న కొద్దీ, అతడిని మెరుగ్గా యూజ్ చేసుకోవాలని, ముఖ్యమైన మ్యాచ్ ల విషయంలో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ తనకు కూడా వర్తింప జేయాలని సూచించాడు. ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే అతడిని ఆడించాలని పేర్కొన్నాడు. భారత పేస్ విభాగాన్నిమరింత బలోపేతం చేయాలని, స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా లేని సమయంలో సిరాజ్ ఒక్కడిపైనే టీమ్ ఆధారపడకుండా ప్రత్యామ్నాయాలు సిద్ధం చేయాలని అశ్విన్ సూచించాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ పర్యటనలో ఆకాశ్ దీప్, ప్రసిధ్ కృష్ణ అద్భుతంగా ఆడారని, అలాంటి వాళ్లను ప్రొత్సహించాలని, అర్షదీప్ సింగ్ లాంటి యువ బౌలర్లను సిద్ధం చేయాలని తెలిపాడు. ఇక ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు టెస్టుల అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీ 2–2 తో డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే. తొలి, మూడో టెస్టులో ఇంగ్లాండ్ గెలవగా, రెండు, ఐదో టెస్టులో ఇండియా గెలిచింది. నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. భారత కెప్టెన్ శుభమాన్ గిల్, ఇంగ్లాండ్ విధ్వంసక ప్లేయర్ హేరీ బ్రూక్ కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది.




# టీమిండియాలో ఊహించని మార్పులు

## జట్టు సారథ్య బాధ్యతలపై ఉత్కంట

ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ డ్రా అయిన తర్వాత టీమిండియా నెక్ట్స్ టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం భారత జట్టులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి? ఏయే ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది? సూర్యకుమార్ యాదవ్, బుమ్రా వంటి సీనియర్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉందనే వార్తలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఆసియా కప్ 2025 కోసం టీమిండియా సన్నద్ధమవుతోంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ నెలలో యూఏఈలో జరగనుంది. భారత్ గ్రూప్ %ూ%లో పాకిస్థాన్, యూఏఈ, ఒమాన్‌తో కలిసి ఉంది. ఈ టోర్నమెంట్ కోసం




భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆసియా కప్‌లో ఆడే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. అతనితో పాటు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు కూడా విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం సన్నద్ధం కావాల్సి ఉండటంతో, సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకోవచ్చు. సూర్యకుమార్ యాదవ్ గైర్హాజరీలో, జట్టు సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో యువ




ఆటగాళ్లైన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఆసియా కప్ జట్టులో తమ స్థానాలను పదిలం చేసుకునే అవకాశం ఉంది. స్థిరంగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్ కూడా జట్టులో చోటు దక్కించుకోవచ్చు. కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో యువ బ్యాట్స్‌మెన్లు సంజు శాంసన్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్, రింకూ సింగ్లకు కూడా చోటు లభించవచ్చు. ఆల్ రౌండర్ల విషయంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్లకు బాధ్యతలు అప్పగించవచ్చు. పేస్ బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ వంటి యువ పేసర్లు ఉండవచ్చు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అవకాశం ఉంది. వరుణ్ చక్రవర్తి టీ20ల్లో తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా రాణించాడు.



# ట్రిబుల్‌ఆర్ వల్ల నష్టపోయే రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించాలి: రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం



**అక్షరకలం/ ప్రతినిధి :**

ట్రిబుల్ ఆర్ వల్ల భూములు కోల్పోతున్న రైతులకు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని అమలు చేయాలని, 2013 చట్టాన్ని అమలు చేసి నష్టపోతున్న రైతాంగాన్ని నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం గట్టుప్పల్ మండల పరిధిలోని తేరటుపల్లి గ్రామంలో ట్రిబుల్ ఆర్ రోడ్డు వల్లరైతులు భూములు పోతున్నాయని గ్రామస్తులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ రోడ్డు విస్తరణ పై మూడు అలైన్మెంట్ చేశారని, ఒకటి,రెండు అలైన్మెంట్ అమలు చేయాలని, మూడవ అలైన్మెంట్లో రైతులు భూములు కోల్పోతున్నారని, రైతులకు నష్టపరిహారం చెల్లించినతర్వాతే రోడ్డు పనులు ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడవ అలైన్మెంట్ వల్ల ఎక్కువమంది రైతులు భూములు కోల్పోవడం జరుగుతుందని, మరి భూములు కోల్పోతే ఓపెన్ వాల్యూ వెషన్ మీద భూములు పోయే రైతులకు నష్టపరిహారం నాలుగు రేట్లు పెంచి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఇప్పుడు భూములు కోల్పోతే ముందు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, అందుకనే భూమికి నాలుగు రేట్లు పెంచి నష్ట పరిహారం ఇవ్వాలని, లేకపోతే రోడ్డు విస్తరణ పనులు అడ్డుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పగిళ్ల శ్రీనివాస్, అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, మల్గే శివ, బండారి కృష్ణయ్య, పబ్బు మారయ్య, కట్ట కృష్ణయ్య, సత్తయ్య, విజిలి రాములు, అచ్చిన బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టితో కూరుకుపోయిన 65 వ నెంబర్ జాతీయ రహదారి

## జాతీయ రహదారి పై పేరుకుపోయిన మట్టిని తొలగించాలని డిమాండ్.



**చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)**

హైదరాబాద్ , విజయవాడ నగరాలను కలుపుతున్న 65వ జాతీయ రహదారి పన పేరుకుపోయిన మట్టిని తొలగించి ప్రమాదాలను నివారించాలని ఆసరా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మేడి హరికృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ పరిధిలో జాతీయ రహదారి పై పేరుకుపోయిన మట్టిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల నుండి వట్టిమర్తి వరకు జాతీయ రహదారిపై దాబా హోటల్స్ ఎక్కువగా ఉండటం మూలంగా వాహనాలు దాబా హోటల్స్ కు వెళ్లేందుకు మరియు తిరిగి రోడ్డు ఎక్కే క్రమంలో ఈ మట్టి అధికంగా రోడ్డు మీదకు వచ్చి కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ప్రమాదకరంగా మారిందన్నారు. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు ఈ మట్టిలో కూరుకుపోయి ప్రమాదాల బారిన పడుతున్నారని వెంటనే రోడ్డు నిర్వాహకులు, సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## సిల్వర్ జూబ్లీ జరుపుకున్న 2000- 2001 బ్యాచ్ ఉరుమడ్ల జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు

**చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)**

చిట్యాల మండలం ఉరుమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 2001 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తమకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులు కావడానికి దోహదం చేసిన



గురువులను సత్కరించారు. అనంతరం తాము చదివిన రోజులలో ఏర్పడిన బంధాలు అనుబంధాలను, తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహారావు, సాంబయ్య, యోగేంద్రనాథ్, నరసింహారెడ్డి, నారాయణ, రవీంద్ర, పూర్వ విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు..

# ఆన్‌లైన్ గేమింగ్ బిల్ 2025ప్రోత్సాహం, నియంత్రణ "రక్షణ"డిజిటల్ వినోద రంగానికి కొత్త దిశ

**అక్షరకలం /ప్రతినిధి:**

భారత పార్లమెంట్ ఆమోదం తెలిపిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రోత్సాహం,నియంత్రణ బిల్,2025 దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.వేగంగా పెరుగుతున్న ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమను నియంత్రించి, సృజనాత్మక రంగానికి కొత్త అవకాశాలు కల్పించడం ఈ బిల్లులో ప్రధాన లక్ష్యం.

బిల్లులోని ముఖ్య అంశాలు...

నైపుణ్యాధారిత ఇ-స్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ %ఁ% క్రియేటివ్ గేమ్స్ కి ప్రోత్సాహం.

జూదం,పందేలు,వ్యసనానికి దారితీసే గేమ్స్ పై పూర్తి నిషేధం.

యువత,పిల్లలు,కుటుంబాల ఆర్థిక భద్రత కోసం కఠిన నిబంధనలు.

ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ మండలి (ఓ జి ఆర్ సి) ఏర్పాటు...

గేమింగ్ రంగంలో డేటా ప్రొటెక్షన్, పారదర్శకత కచ్చితంగా పాటించాలి.

బిల్లులోని చట్టపరమైన అంశాలు..

1. లైసెన్స్ తప్పనిసరి,ఏదైనా ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీకి తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. లైసెన్స్ లేకుండా పనిచేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటారు.
2. వయస్సు పరిమితి,18 ఏళ్ల లోపు పిల్లలు మోసపూరిత గేమ్స్ ఆడకుండా కఠినమైన వయస్సు ధృవీకరణ విధానం ఉండాలి.
3. జరిమానాలు,నిబంధనలు ఉల్లంఘిస్తే కంపెనీలకు రూ. 50 లక్షల వరకు జరిమానా, లైసెన్స్ రద్దు,అవసరమైతే జైలు శిక్ష కూడా విధించవచ్చు.
4. ప్లేయర్ రక్షణ,ఆటగాళ్ల డబ్బు,డేటా భద్రతకు కంపెనీలు చట్టపరమైన బాధ్యత వహించాలి.డబ్బు మోసం జరిగితే



ఆటగాడికి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది.

5. జ్యుడీషియల్ రివ్యూ,ఈ బిల్లులో తీసుకున్న నిర్ణయాలను హైకోర్టు, సుప్రీంకోర్టుపరిశీలించగలదు
6. ప్రచార నియంత్రణ,గేమింగ్ ప్రకటనలు తప్పుదారి పట్టించేలా,వ్యసనాన్ని ప్రోత్సహించేలా ఉండకూడదు.లైంగిక, మతపరమైన,రాజకీయంగా సున్నితమైన కంటెంట్ నిషేధం.
7. ప్రాంతీయ అధికారాలు.
8. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా పర్యవేక్షణ హక్కులు ఉంటాయి.కేంద్ర బోర్డు, రాష్ట్ర అధికారాలు కలిసి ఈ రంగాన్ని నియంత్రిస్తాయి.

ప్రభుత్వం ఏమంటోంది..?

ఐటీ శాఖ మంత్రి మాట్లాడుతూ "గేమింగ్ రంగం డిజిటల్ ఎకానమీకి ఒక ముఖ్య బలం. కానీ గ్యాంబ్లింగ్,వ్యసనం, మోసాలు దేశ యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయి.ఈ బిల్లుతో ఇన్నోవేషన్ కి ప్రోత్సాహం,హానికరమైన గేమ్స్ కి ఆపేసి సమతుల్యం సాధిస్తున్నాం"అన్నారు.

ప్రజల స్పందన...

యువత "సురక్షిత వాతావరణంలో ఆడుకునే అవకాశం వస్తోంది"అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇ-స్పోర్ట్స్ ఆటగాళ్లు..

"ఈ బిల్లుతో ఇండియాలో గేమింగ్ ఒక క్రీడా పరిశ్రమ స్థాయికి ఎదగవచ్చు" అని చెబుతున్నారు.కొంతమంది నిపుణులు..చాలా కఠిన నిబంధనలు పెట్టడం వల్ల స్టార్ట్-అప్స్,చిన్న గేమింగ్ కంపెనీలకు భారంగా మారవచ్చు ని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిపుణుల విశ్లేషణ...

ఈ బిల్లుతో గేమింగ్ రంగం క్రమబద్ధీకరించబడుతుంది.

దేశీయంగా స్టార్ట్-అప్స్ కు కొత్త అవకాశాలు వస్తాయి.భారత్ ప్రపంచ గేమింగ్ మార్కెట్‌లో కేంద్రంగా మారే అవకాశం ఉంది.

కానీ,అమలు విధానం సమతుల్యంగా ఉండాలని సూచిస్తున్నారు.

**వ్యాసకర్త :**
**కంచర్ల నిశాంత్ కుమార్.**
**అడ్వకేట్,తెలంగాణ హైకోర్టు.**
**8099030375.**

# పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం ప్రశంసనీయం....

**మంగపేట, సెప్టెంబర్ 07( అక్షర కలం ) :**

ఋ మండలంలో వినాయక నిమజ్జనం శాంతియుతంగా, ప్రశాంతంగా జరిగింది. గణపతి నవ రాత్రులకు ప్రారంభంకు ముందే మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గణేశ్? ఉత్సవ కమిటీ సభ్యులతో, మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో మంగపేట పోలీస్ స్టేషన్ లో ఎస్సై టీవీఆర్.సూరి ప్రత్యేక సమావేశం నిర్వహించి గణపతి నవ రాత్రులను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సమావేశం నిర్వహించారు. ఉత్సవ కమిటీలు, యువత ముందస్తు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, భద్రత పరమైన చర్యల దృష్ట్యా పోలీసు శాఖ సూచించే నియమ నిబంధనలు పాటించాలని సమావేశంలో సూచించారు. శాంతి సామరస్యాల ప్రతీకగా ఉత్సవాలు ఉండాలని, మండపాల వద్ద నిబంధనలు పాటించాలని, పోలీసు అనుమతులు తీసుకోవాలని, శాంతి, సామరస్యానికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని , సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. భక్తి శ్రద్ధలతో, ప్రశాంతంగా, నిబంధనలకు లోబడి నిమజ్జనం నిర్వహించుకోవాలని, గణేశ్? విగ్రహాల నిమజ్జన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను వివరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి నిమజ్జనం జరిగే ప్రదేశాల వద్ద, వినాయక విగ్రహాలను నిమజ్జనం కోసం తరలించే మార్గంలో , ఊరేగింపు సమయంలో పోలీసు సిబ్బందిని నియమించి తగిన ట్రాఫిక్ కంట్రోల్ తో పాటు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం వంటి పటిష్ట చర్యల ఫలితంగా మండలంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, విజయవంతంగా, ప్రశాంతంగా ముగిసింది. గణపతి నవ రాత్రులు





సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ, అల్లర్లు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనలు మేరకు మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్. సూరి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం ప్రశంసనీయం.

# చంద్రగ్రహణంతో ఆలయం మూసివేత

**తిరుమల**

తిరుమలకు భక్తులు పోటెత్తారు. శనివారం వారాంతం కావడంతో భక్తుల రద్దీ బాగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు- భక్తులతో కిటకిటలాడాయి. బయట 4 కిమీ మేర భక్తులు క్యూ లైన్లలో బారులు తీరి ఉన్నారు . ఉచిత సర్వ దర్శనం భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. -టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు 7 గంటల సమయం.... 300/ రూపాయల ప్రత్యేక దర్శనం భక్తులకు 5 గంటల సమయం పట్టింది. ఇక శుక్రవారం తిరుమల శ్రీవారిని 69 వేల 531 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 31 వేల 439 మంది భక్తులు తలనీలాలను సమర్పించుకున్నారు. సెప్టెంబర్ 5 వ తేది తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.49 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని టీ-టీ-డీ అధికారులు తెలిపారు. ఆదివారం చందగ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయం మూసివేయనున్నారు. సాయంత్రం 3.30 నుంచి మరుసటిరోజు తెల్లవారుజామున అనగా సెప్టెంబర్ 8వ తారీఖు 3 గంటల వరకు ఆలయాన్ని 12గంటల పాటు- మూసివేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సోమవారం ఉదయం ఆరు గంటల వరకూ స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతించరు. ఆదివారం రోజున శ్రీవాణి టికెట్లను ఆన్ లైన్ లో తీసుకున్న భక్తులను మధ్యాహ్నం 1.30 గంటలకు దర్శనానికి అనుమతిస్తారు. సెప్టెంబర్ 7 ఆదివారం చంద్రగ్రహణం కావడంతో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలను స్వీకరించడం లేదని, ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేశామని టీటీడీ అధికారులు తెలిపారు.



# గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు. ఈ రోజు నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడమైనదని తెలియజేసారు.

# బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ లో ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు

**అక్షర కలం / భద్రాచలం ప్రతినిధి**

భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం లో బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చెన్నం హనుమంతరావు సెక్రటరీ యడారి శివరామకృష్ణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అందరూ కలిసి జర్నలిస్ట్ వేడుకలు ఘనంగా వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భద్రాచలం రవాణా శాఖ అధికారి సంగం వెంకట పుల్లయ్య ముందుగా కేక్ కటింగ్ చేసి మాట్లాడుతూ అందరికీ జర్నలిస్టు డే శుభాకాంక్షలు తెలియజేస్తూ పెన్ను గన్ను లాంటిదంటూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని, ప్రభుత్వానికి ప్రజలకు




వీరు వారదులనని, సమాజ సేవలో వీరి కృషి ఎంతో అభినందనీయమని, ఎటువంటి ఒత్తిళ్లు ఎదురైనా నిజాన్ని నిర్భయంగా చూపగల చెప్పగల నిస్వార్థపరులని ప్రస్తుత సంఘటనలు వాస్తవాలు సమాచారాలను ప్రజలకు అందించడానికి ప్రజలను చైతన్య పరచడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులను గౌరవించడం అందరి బాధ్యత అని తెలియజేశారు, అదేవిధంగా మాజీ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు పై ప్రతినిత్యం పోరాడుతూ, ప్రజల పట్ల అంకిత భావంతో పనిచేస్తూ వారిని చైతన్యవంతులు గా తయారు చేస్తున్న జర్నలిస్టులను వారిపై గల అత్యంత గౌరవంతో శాలువాలతో సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని వారికి మా ప్రత్యేక హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని




తెలియజేశారు, అనంతరం ప్రెస్ క్లబ్ తరఫున ప్రెసిడెంట్ మరియు సెక్రటరీలు కమిటీ సభ్యులందరికీ జ్ఞాపికలు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యులు దేరంగుల. రవి, రాజేష్ రెడ్డి, రాజు, ఆర్.వెంకటేశ్వర్లు(వెంకట్), సాయి కౌశిక్, నవీన్, రామకృష్ణ, జీవన్ శౌర్య, భరత్, లక్ష్మణ్, ఋషి కుమార్, సాలయ్య ,బాబాజీ, ఎండి పాషా, బూర్గంపహాడ్ ఎస్ఐ మేడ ప్రసాద్ బూర్గంపహాడ్ ఎంపీడీవో, సారపాక పంచాయితీ కార్యదర్శి మహేష్, ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, రోటరీ క్లబ్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీ, పి ఎ సి సి చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీష్, తుపాకుల రవి, గోనెల నాని, కొనకంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బిఈడి కళాశాల ఆకస్మిక తనికి..ఐటీడీఏ పీవో బి రాహుల్







**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

బిఈడి కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు సమయానుకూలంగా మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారం అందించి వారి విద్యకు భంగం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బిఈడి కళాశాల విద్యార్థినిలకు తెలిపారు ఆదివారం నాడు భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినిలకు తయారు చేస్తున్న వంటకాలను, చికెన్, కూరగాయలు వండిన ఆహారాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థినిలకు భోజనం అందిస్తున్నది లేనిది మరియు కళాశాలలో నెలకొన్న సమస్యల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థినిలకు వండిన ఆహారం వేడిగా ఉన్నప్పుడే వడ్డించాలని, విద్యార్థినిలకు వండిన భోజనం సరిగా లేకపోవడంతో మరియు మెనూ ప్రకారం ఈరోజు తప్పనిసరిగా చికెన్ ఉండవలసి ఉండగా చికెన్ సరఫరా లేటుగ అవడంతో చికెన్ సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ను మందలించి, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న అన్ని ఇన్స్టిట్యూషన్లలో సమయానుకూలంగా నాణ్యతగా ఉండే చికెన్ సరఫరా చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్లు చికెన్ సరఫరా నాణ్యతగా ఉన్నది లేనిది ఏ టి డి ఓ మానిటరింగ్ చేయాలని, అలాగే వంట చేసే సిబ్బంది వంట విషయంలో అశ్రద్ధ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చినందున వెంటనే సిబ్బందిని మార్చివేసి, కొత్తవారిని నియమించాలని ఏ టి డి ఓ కి సూచించారు. వర్షాకాలంలో డార్మెటరీ, డైనింగ్ హాల్ మరియు తరగతి గదులు, టాయిలెట్స్, బాత్రూమ్స్ ఉరుస్తున్నాయని విద్యార్థినిలు పిఓ దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంత తొందరగా మరమ్మతులు చేయించాలని ఏఈ ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు. విద్యార్థినిలు మీ యొక్క విద్యకు భంగం కలగకుండా చదువుకోవాలని మీకు ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా కల్పిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ టి డి వో అశోక్ కుమార్, టి ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా శానం నిర్మల



**మంగపేట, సెప్టెంబర్ 07 ( అక్షర కలం ) :**

కాంగ్రెస్ పార్టీ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలిగా శానం నిర్మల మరో మారు ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రమైన మంగపేటలో కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షురాలిగా శానం నిర్మల , ప్రధాన కార్యదర్శిగా చింత చంద్రావతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గీకురు భాగ్య , జిల్లా ఉపాధ్యక్షురాలు కటుకూరి రాధిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీ.వీ. హిదాయతుల్లా, నాయకులు పూజరి సురేందర్, సిద్ధంశెట్టి వైకుంఠం, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, చాద మల్లయ్య, ఎర్రంకాని సురేష్, చింతా పున్నారావు, చౌలం వెంకటేశ్వర్లు, ధూళిపాల బాలకృష్ణ, కొమరం బాలయ్య, కొమరం సారయ్య, ఎడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్త దానం.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిఎస్పి కె.శివరాం రెడ్డి.

**నల్లగొండ, సెప్టెంబర్ 7 అక్షర కలం ,ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినం సందర్భంగా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవక్త కరుణ,మానవత్వం,సత్యనిష్ఠలను స్మరించారు. యువత ప్రవక్త అడుగుజాడల్లో నడిచి సమాజానికి సేవ చేయాలని ఆయన సూచించారు. మిలాద్ కమిటీ ప్రతి ఏడాది రక్తదాన శిబిరాలు నిర్వహించి,ఎన్నో ప్రమాదాల బారిన పడ్డ రోగులకు రక్తాన్ని అందించి,రక్త దాతలుగా నిలుస్తున్నారని,మిలాద్ కమిటీ గత15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించ దగ్గ విషయం అన్నారు. నల్లగొండలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను డిఎస్పిఅభినందించారు. కార్యక్రమంలో నల్లగొండ వన్ టౌన్ సిఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,మిలాత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



**అక్షర కలం /ప్రతినిధి:**

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారంగట్టుప్పల మండల పరిధిలోని తేరటు పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం ప్రభుత్వం 11 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా భావద్వేగా లను రెచ్చగొడుతూ విధ్వంస పాలన కొనసాగిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడిచిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామాల్లో స్థానిక సమస్యల పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన అన్నారు. గత ఏడాది కాలంగా అధికారుల ఇన్చార్జి పాలనలో జవాబుదారితనం లోపించిందని, దాని ద్వారా గ్రామీణ అభివృద్ధి కుంటుపడిందని ఆయన అన్నారు. ఒకప్పుడు పల్లె వెలుగు బస్సులు మారుమూల గ్రామాల్లో బస్సులు వచ్చేవని, ఇప్పుడు మాత్రం పల్లె వెలుగు బస్సులు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మారు మూలగ్రామాలకు పల్లె వెలుగు బస్సులు పునరుద్ధరించాలని ఆయన అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేసి వాటిపై పోరాటాలు నిర్వహించాలని, ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రజా పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 12 కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలను మండల కేంద్రాల్లో, గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని, మేధావులు,పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఏచూరి వర్ధంతిని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పగిళ్ల శ్రీనివాస్, అచ్చిన శ్రీనివాస్, వల్లూరు శ్రీశైలం, మల్లే శివ, బండారి కృష్ణయ్య, పబ్బు మారయ్య, కట్ట కృష్ణయ్య, సత్తయ్య, విజిలి రాములు, అచ్చిన బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండకు తరలిన అంబేద్కర్ సంఘం నాయకులు



మంగపేట, సెప్టెంబర్ 07( అక్షర కలం ) : ఋ హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఆదివారం జరిగిన అంబేద్కర్ యువజన సంఘం సమీక్ష సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుగ్గిల సురేష్, జానపట్ల జయరాజ్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆదివారం మంగపేట నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సీనియర్ నాయకులు కర్రీ శ్యామ్ బాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దీగొండ కాంతారావులు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ ఆశయాల కోసం పని చేస్తాం, అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తాం, అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుగ్గిల సురేష్, జానపట్ల జయరాజ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సీనియర్ నాయకులు కర్రీ శ్యామ్ బాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దీగొండ కాంతారావు, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస చారి, కర్రీ శ్రీను, కోశాధికారి యాసం హరీష్, నిమ్మగడ్డ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందజేసిన రవన్న...



**నాంపల్లి/ అక్షర కలం :**

నాంపల్లి మండల పరిధిలో గల స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన తల్లోజు ధనయ్య చారి ఈ రోజు ఆకస్మికంగా మరణించడంతో విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు ధనయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వీరి కుటుంబ సభ్యులకు 10000 పది వేల ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే లక్ష్మణపురం గ్రామానికి చెందిన దెప లలితమ్మ అనారోగ్యంతో మరణించడంతో లలితమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు వీరి కుటుంబ సభ్యులు 10000 పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వీరితో పాటు మాజీ ఎంపిటిసి బెక్కం రమేష్,మాజీ ఉప సర్పంచ్ చెవుల రఘుమారెడ్డి,ఆవుల వెంకటయ్య,నలుపు వెంకటేశ్వర్లు,గడ్డి పుల్లయ్య తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ కార్పొరేటీకరణకు మోడీ సర్కార్ కుట్ర

**-10న జరిగే రైతు సదస్సును జయప్రదం చేయండి**

**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గోవిందరావు**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : వ్యవసాయ కార్పొరేటీకరణకు మోడీ సర్కార్ కుట్ర చేస్తుందని దేశీయ సంస్థలు మాదిరి వ్యవసాయాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించి రైతులను కూలీలుగా మార్చే యత్నంలో ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ఆరోపించారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు అంతర్జాతీయంగా అమెరికా ఆంక్షలకు మోడీ తలొగ్గారని -ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మంజిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఆదివారం జరిగింది. సమావేశంలో కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ ఇప్పటికే కార్పొరేట్ -శక్తులకు తలొగ్గి వ్యవసాయ రంగ సబ్సిడీలను రద్దు చేసిన మోడీ సర్కార్ ఇప్పుడు పత్తి దిగుమతిపై సుంకాన్ని రద్దు చేయడం భారతదేశ వ్యాప్తంగా పత్తి రైతులను ఆర్థికంగా దెబ్బతీయడమేనని ఆయన తెలిపారు. విదేశాల నుంచి దిగుమతి అయ్యే పత్తిపై గతంలో 11 శాతం పన్ను విధించే కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఆ పన్నును పూర్తిగా రద్దు చేసిందని దీని వల్ల దేశ వ్యాప్తంగా రైతులు -పండిస్తున్న పత్తి కంటే విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న పత్తి రేటు తక్కువగా ఉండి స్థానికంగా ఉత్పత్తి అయ్యే పత్తికి ధర తక్కువగా ఉంటుందని దీని వల్ల పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి చేసుకుంటున్న పత్తిపై రద్దు చేసిన పన్ను ప్రతిపాదనను తక్షణం ఉపసంహరించుకోవాలని యధావిధిగా 11 శాతం పన్నును విధించాలని ఆయన -డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు చట్టబద్దమైన మద్దతు ధర కోసం -సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తుందని ఆ క్రమంలోనే ఖమ్మంలో ఈనెల 10న ఉదయం 10 గంటలకు స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో రైతు సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర రైతు -సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాగం హేమంతరావు, పర్ష పద్మ, ఇతర రైతు సంఘాల బాధ్యులు హాజరవుతున్నారని గోవిందరావు తెలిపారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, ఏపూరి రవీంద్రబాబు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పావులూరి మల్లికార్జున్, వెంకటనర్సయ్య, పుచ్చకాయల సుధాకర్, మార్గం శ్రీనివాస్, పాల్గొన్నారు.

# రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు

**- పదిరోజుల్లో మూడోసారి కాంగ్రెస్ గూటికి చేరికలు**

**- తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు కండువా**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు.అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, ఎనికే జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాలు కల్పిస్తా మంచిగా చదువుకోండి

**కస్తూరిబా విద్యార్థినులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా**

**62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన**

**రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వసతుల**

**అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదు**

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**









**నారాయణపురం, (అక్షర కలం) /ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం పాఠశాల మొత్తం పరిశీలించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి విద్యార్థినుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, డార్మెటరీ హాల్స్, బాత్రూంలు, టాయిలెట్లు, ప్లే గ్రౌండ్ లాంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని ఆరా తీశారు... పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు... ప్రతి తరగతి గది, డార్మెటరీ హాల్ లను పరిశీలించి... విద్యార్థినుల సంఖ్యాకు సరిపడా అదనపు తరగతి గదుల నిర్మాణం, నూతన డార్మెటరీ హాల్స్ తో పాటు 12 మంది విద్యార్థినులకు ఒక్కో టాయిలెట్, బాత్రూమ్స్ చొప్పున ఉండేలా సరిపడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు కస్తూరిబా బాలికల పాఠశాల పరిసరాలని కలియ తిరుగుతూ ప్లే గ్రౌండ్ ఎలా ఉండాలి ఎటువైపు డార్మెటరీ హాల్స్ , అదనపు తరగతి గదులు ఉండాలనే అంశం పై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.. ప్రభుత్వ విభాగానికి చెందిన ఇంజనీర్లు వేసిన ఇంజనీర్ ప్లానను పరిశీలించి.. విద్యార్థునుల భవిష్యత్తు కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రెడీ చేయించి పనులు మొదలు పెడతామన్నారు. ఇప్పటికే తన వ్యక్తిగత ఇంజనీరింగ్ బృందంతో ఎటువంటి మౌలిక సదుపాయాలు అవసరం అనే విషయాలను స్వయంగా తెప్పించుకున్న గౌరవ ఎమ్మెల్యే ఆ వైపుగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నామన్నారు... రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వ సతుల అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తి లేదన్నా ఆయన ఇప్పటికే మర్రిగూడెం కస్తూరిబాలో 1 కోటి 25 లక్షల రూపాయల సొంత నిధులతో 9 అదనపు తరగతి గదులు, 30 కి పైగా బాత్రూంలు, టాయిలెట్స్ నిర్మాణం తో పాటు సరిపడా ఆట స్థలాన్ని కూడా తయారు చేసి ఇస్తున్నామని గుర్తు చేశారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి సాయ శక్తుల కృషి చేస్తున్నామన్నారు... గౌరవ ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులతోపాటు కస్తూర్బా సిబ్బంది, సంబంధిత శాఖ ఇంజనీర్ లు పాల్గొన్నారు...

# పవిత్ర గ్రంథం ఖురాన్ పఠనం తప్పనిసరి....

**విశ్వ శాంతికి మనమంతా పునాది వేద్దాం..**

**ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి.**

**ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి, ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మి, మస్జిద్ నిర్మాణ నిర్వాహకులు సయ్యద్ షఫీ, పెద్దలు ఘని లకు ఘన సత్కారం.**







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పవిత్ర గ్రంథం ఖురాన్ పఠనం తప్పనిసరి అని, ప్రతి ముస్లిం కుటుంబం పవిత్ర గ్రంథం ఖురాన్ ను ప్రేమించాలని, అల్లాహ్ కే ప్యారే నబీ, ప్రవక్త మహమ్మద్ (స . అ. ) చూపిన మార్గంలో పయనిస్తూ.. తల్లిదండ్రులకు సేవలు చేయాలని ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులుహజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి అన్నారు. ఖురాన్ ను చదవడం, నేర్చుకోవడం ద్వారా ప్రతి వ్యక్తి ఇహ, పరలోక సాఫల్యం పొందుతాడని, ఎదుటి వారికి ఆదర్శంగా నిలబడతాడని ఆయన పేర్కొన్నారు. నగరంలోని రఘునాథ పాలెం మండలం పువ్వాడ ఉదయం ఉదయ్ నగర్ ప్రాంతంలో గల నూతన మస్జిద్ ఎ అబ్బాస్ మస్జిద్ ప్రారంభోత్సవం, ఇస్లాం ధార్మిక అంశంలో రెండు రోజుల ఇస్లాం ధార్మిక వర్క్ షాప్ లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతన మస్జిద్ ప్రారంభోత్సవ%శీ% సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సభలో ప్రతి ఒక్కరు, యువత 5 పూటల నమాజును ఆచరించాలని, విశ్వశాంతి కోసం మనమంతా పునాది వేద్దామని కోరారు. నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటుపడుతున్న సందర్భాలను మనం గమనిస్తున్నామని, చెడు, వ్యసనాలను పారద్రోలాల%శీ%టే కేవలం నమాజులతో, ఆధ్యాత్మిక చింతనతో కూడిన ప్రవక్త చూపిన మార్గాలతోనే సాధ్యం అవుతుందని వారన్నారు. ప్రవక్త చూపిన సంప్రదాయాలను నిర్లక్ష్యం చేయకూడని, ప్రతి వ్యక్తి తన జీవిత చరమాంకాన్ని గుర్తెరిగి ఇకపై ఇస్లాం సూచించిన పద్ధతుల ప్రకారం జీవించడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. నేటితరం పిల్లలకు ఉర్దూ మీడియం పాంత్యాంశాల బోధన తప్పనిసరి అని వారన్నారు. ఇస్లాం మదర్సాలను ప్రోత్సాహించి, అరబ్బీ, ఉర్దూ బోధనలను విశ్వవ్యాప్తం చేయడంలోనూ, వారీకి శిక్షణను అందింప చేయడంలో చిన్నారుల తల్లిదండ్రులు చొరవ చూపాలని ఆయన కోరారు. ఇస్లాం మదర్సాలు, నూతన మస్జిద్ ల నిర్వాహకుల కృషి వారి త్యాగం వృథా కాదని, అల్లాహ్ తాలాహ్ వద్ద కచ్చితంగా తగిన ప్రతిఫలం లభిస్తుందని ఆయన అన్నారు.ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి ప్రసంగాలు, సందేశాలు తిలకించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు జిల్లాలైన మహబూబాబాద్ సూర్యాపేట నల్గొండ, పొరుగు రాష్ట్రంలో గల వత్సవాయి, నందిగామ, జగ్గయ్యపేట హైదరాబాద్ ప్రాంతాల నుంచి ముస్లిం మైనార్టీ ప్రజలు తండోపతండలుగా తరలివచ్చి రెండు రోజులపాటు జరిగిన వర్క్ షాప్ లో పాల్గొన్నారు.. ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హర్షద్ అలీ కాస్మి ప్రసంగానికి ముస్లిం మైనారిటీ ప్రజలు మంత్రముగ్ధులై మహమ్మద్ ప్రవక్త చెప్పిన మార్గంలో పయనించేందుకు సంసిద్ధమై కంకణ బద్దులమవుతామని ముక్తకంఠంతోనే నినదించారు.ధార్మికవేత్త పెద్దలకు ఆర్ పి వి. ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ శుభాకాంక్షలు.. ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి, ముఫ్తీ అబ్దుల్ రాహుఫ్ ఖాన్ ఖాస్మి, మస్జిద్ నిర్మాణ నిర్వాహకులు సయ్యద్ షఫీ, పెద్దలు ఘని లకు ఘన సత్కారం.ఇస్లాం ధార్మిక రెండు రోజుల వర్క్ షాప్ ను పురస్కరించుకొని పువ్వాడ ఉదయ్ నగర్ ప్రాంతంలో నూతన మస్జిద్ ఎ అబ్బాస్ మస్జిద్ ప్రారంభోత్సవం సందర్భంగా ధార్మిక వేత్తలకు, ముఫ్తీలకు, మస్జిద్ నిర్మాణ నిర్వాహకులను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నజీరుద్దీన్, పాండురంగాపురం నాలుగో డివిజన్ పాండురంగాపురం నాలుగవ డివిజన్ ప్రాంత మస్జిద్ ఎ ఫర్హాన్ గౌరవ సలహాదారులు యాసీన్, టూ టౌన్ కమిటీ బాధ్యులు అల్లా బఖష్, మోమినన్ ప్రాంత అధ్యక్షులు నూరుల్ హక్ , తదితరులు ఉన్నారు.

## హేమాచలుని ఆలయం మూసివేత



**మంగపేట, సెప్టెంబర్ 7 ( అక్షర కలం ) :**

రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులోని శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం ద్వారబంధనం చేశారు. ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం కావడంతో మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం పూజలు, నైవేద్యం కార్యక్రమాల అనంతరం గర్భాలయంతో పాటు ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలను మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం చేశారు. సంప్రోక్షణ కార్యక్రమం అనంతరం సోమవారం ఉదయం 9 గంటల నుండి భక్తులకు యధావిధిగా స్వామివారి దర్శనం కల్పించబడునని ఆలయ కార్య నిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు తెలిపారు.

## దశాబ్దాల తర్వాత కూడా సవరించని పెన్షన్లు.....

**అక్షర కలం/ ప్రతినిధి :**

పదవీ విరమణ సమయంలో బ్యాంకు పెన్షనర్లకు చెల్లించే పెన్షన్ దశాబ్దాల తర్వాత కూడా సవరించకుండా చెల్లించబడుతుంది. వేతనాలు సవరించినప్పుడల్లా పెన్షన్‌ను కూడా దామాషా ప్రకారం సవరించాలి. బ్యాంకు పదవీ విరమణ చేసినవారి విషయంలో ఇది జరగలేదు. 5 సంవత్సరాలకు ఒకసారి బ్యాంకు సిబ్బందికి జీతాలు సవరించబడతాయి. కానీ దశాబ్దాల తర్వాత కూడా పెన్షన్ సవరించబడలేదు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ దీపక్ మిశ్రాజీ (1990–1991) ఒకసారి వేతనాలు సవరించినప్పుడల్లా పెన్షన్‌ను దామాషా ప్రకారం సవరించాలని చాలా స్పష్టంగా చెప్పారు. వేతన సవరణ మరియు పెన్షన్ సవరణ రెండూ విడదీయరానివి. పెన్షన్ ప్రభుత్వ దయపై కాదు, ఉద్యోగుల హక్కు. పెన్షన్‌కు సంబంధించిన విషయాలను ఎప్పుడూ వ్యాజ్యం కోసం.కోర్టులకు లాగకూడదు, పెన్షన్ ప్రధానంగా సంస్థ లేదా విభాగానికి చేసిన సేవ కారణంగా పెన్షనర్ గౌరవప్రదంగా జీవించడం కోసం ఉద్దేశించబడింది. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇంత స్పష్టమైన ప్రకటన చేసినప్పటికీ, పెన్షన్ నవీకరణ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉంది. బ్యాంకు పెన్షనర్ల పెన్షన్ నవీకరణను ఖరారు చేయాలని నేను కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

కంఠంశెట్టి లక్ష్మణ్‌రావు
విశాఖపట్నం

## భూమికి రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుంది అది విడదీయలేనిది

**భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదు,అది ఒక స్టేటస్**

**మునుగోడు నియోజకవర్గం రైతులే అత్యధికంగా భూములు కోల్పోతున్నారు**

**భూనిర్వాసితులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**అక్షర కలం /ప్రతినిధి:**

ఇటీవల త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్మెంట్ ను ప్రభుత్వం సూత్రప్రాయంగా ప్రకటించిన నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ నుండి మొదలవుతున్న త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో భూములు కోల్పోతున్న రైతులు ఈరోజు స్థానిక శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నారాయణపురం మండల కేంద్రంలో కలిశారు... ఓ ఆర్ ఆర్ నుండి త్రిబుల్ ఆర్ మధ్యలో ఉండాల్సిన దూరము ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా సెట్ చేశారని, చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గానికి వచ్చేసరికి ఆ రెండు రహదారుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి అలైన్మెంట్ ఫైనల్ చేస్తున్నారని... వేరే చోట ఎంత దూరమైతే ఉన్నదో ఇక్కడ కూడా అంత దూరంలోనే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని రాజ్ గోపాల్ రెడ్డి కి విన్నవించారు... చౌటుప్పల్ పట్టణంలో ఉన్న ప్రముఖ పరిశ్రమలకు లాభం చేకూర్చడానికే అలైన్మెంట్ మార్చారని విమర్శించారు... పరిశ్రమల యాజమాన్యాలకు మేలు చేయడానికి వందల మంది రైతుల వ్యవసాయ భూములు కోల్పోతున్నమని ఆవేదన చెందారు...దక్షిణ భాగంలో మునుగోడు నియోజకవర్గం నుండి అత్యధికంగా రైతులు నిర్వాసితులవుతున్నారని , నేను కూడా రైతు కుటుంబం నుండి వచ్చానని రైతులు పడుతున్న కష్టాన్ని కనులారా





చూశానని భూమికి రైతుకు మధ్య ఒక భావోద్వేగా అనుబంధం ఉంటుందని అన్నారు..%===% ఉత్తర భాగం అలైన్మెంట్ ను టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఫైనల్ చేశారని.. ఉత్తర భాగంలో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు... దక్షిణభాగం అలైన్మెంట్ ప్రకటించే సందర్భంలో ఈ అలైన్మెంట్లో భూములు కోల్పోతున్న సంబంధిత శాసనసభ్యుల కు సమాచారం అందించి వారి సలహాలు సూచనలు తీసుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు... అలైన్మెంట్ ప్రకటన మీలాగే నేను కూడా పేపర్లో చూశానని చెప్పారు... నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న కేంద్ర మంత్రి గట్కరి గారితో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు... మీకు న్యాయం జరిగేంతవరకు శాసన సభ్యునిగా మీతో పాటు కలిసి పోరాడుతానని తెలిపారు.. గౌరవ ఎమ్మెల్యే ని కలిసిన వారిలో నారాయణపూర్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు, గట్టుప్పల్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు ఉన్నారు.

# వసతిగృహాలలో ఉండే విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది చాలా జాగ్రత్తగా ఉండాలి

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతివారం విద్యార్థినులకు సి.బి.పి టెస్టులు నిర్వహించండి**

**జ్వరాల బారిన పడిన విద్యార్థులకు నయం అయ్యేంతవరకు ఇక్కడే చికిత్స అందించి ఆ తర్వాత ఇంటికి పంపించండి**

**ప్రతి విద్యార్థినికి మొదట క్రమశిక్షణ అవసరం ఆ తర్వాతే చదువు**

**ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి**

**మోడల్ పాఠశాల వసతిగృహ**



**తనిఖీలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి....**

**యాదాద్రి భువనగిరి జిల్లా/ (అక్షరకలం ) ప్రతినిధి :**

ఓవైపు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి, ప్రభుత్వ బడులలో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి నగదు బహుమతులు, జ్ఞాపికలు అందిస్తూనే... మరోవైపు రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల్లో ఉండే విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇప్పటికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఏ ఏ సమస్యలు ఉన్నాయనే అంశాలపై తన వ్యక్తిగత ఇంజనీర్ల బృందం తో పరిశీలన చేయించి నివేదిక తెప్పించుకున్నారు... ఆ నివేదిక ప్రకారము విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తన సొంత నిధులతో అదనపు తరగతి గదులు, నూతన బాత్రూంలు టాయిలెట్స్, కాంపౌండ్ వాల్ తోపాటు ప్లే గ్రౌండ్ క్లియరెన్స్ లాంటి పనులకు శ్రీకారం చుట్టారు... దాంట్లో భాగంగానే వీలైనప్పుడల్లా ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల మరియు వసతి గృహాలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటున్నారు... ఆ సమస్యల పరిష్కారం కోసం స్థానిక నాయకులతో పాఠశాల అభివృద్ధి కమిటీలు వేస్తూ అభివృద్ధి పనులను చేయిస్తున్నారు... ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలంలోని మోడల్ స్కూల్ వసతి గృహాన్ని తనిఖీ చేశారు... విద్యార్థినులను వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు... వెంటనే స్థానిక నాయకులతో వసతి గృహ పాఠశాల అభివృద్ధి కమిటీ వేసి సమస్యల పరిష్కారం కోసం పని ప్రారంభించారు... అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరమని క్రమశిక్షణతో చదువుతూ ముందుకు వెళ్లాలని సూచించారు... విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు... సీజనల్ వ్యాధుల సమయంలో ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రతివారం సి బి పి టెస్టులు నిర్వహించాలని, జ్వరాల పారిన పాడిన విద్యార్థినులకు ఇక్కడే మెరుగైన చికిత్స అందించి నయం అయిన తర్వాతే వారి ఇంటికి పంపించాలని సూచించారు... వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు సరిపడా అదనపు తరగతి గదులు, బాత్రూంలు, టాయిలెట్స్, దోమలు రాకుండా మెష్ లాంటివాటి తోపాటు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు గౌరవ ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు మండలానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మట్టి మనుషులు చేసిన పోరాటమే సాయుధ పోరాటం

**ఈనెల 11నుండి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు : సిపిఐ జిల్లా కార్యదర్శి,నెల్లికంటి సత్యం**

**అక్షర కలం /ప్రతినిధి :**

భూమికోసం,భుక్తి కోసం దొరలు, భూసాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మట్టి మనుషులు చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా బిజెపి చరిత్రను వక్రీకరించే ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, %మీాజ% నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు.ఆదివారం సిపిఐ కార్యాలయంలో మాగ్ధుమ్ భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో %మీాజ% నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నైజాం కు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం తెలంగాణ అగ్ని కణంగా మారిందని అన్నారు. ఈపోరాటంలో నాలుగువేల అమరవీరుల రక్త తర్పణంతో చేయడం జరిగిందన్నారు.అదేవిదంగా దొరలు,భూస్వాముల లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మట్టి మనుషులు చేసిన మహోత్తరమైన పోరాటాన్ని అవమానపరిచి సాయుధ పోరాట యోధులకు రావలసిన పింఛన్లను ఎత్తివేసిన హీనమైన చరిత్ర ఉందని విమర్శించారు. సెప్టెంబర్ 17 పేరుతో బిజెపి అమరవీరులను







స్మరించుకోవడం సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 11 నుంచి 17 వరకు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగా సాయుధ పోరాట చరిత్ర గలిగిన చిట్యాల మండలం గుండ్రా%శీ%పల్లి గ్రామంలో 11వ తేదిన అమరవీరుల స్థూపం వద్ద సాయుధ పోరాటం వారోత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉన్నదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై కక్షగట్టి రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను ఇవ్వకుండా మోసం చేస్తుందని ఆరోపించారు. దీని మూలాన వ్యాపారస్తులు కూడా యూరియాను కృత్రిమ కొత్తగా సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతుల వ్యవసాయానికి సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు

**10న సురవరం సంస్మరణ సభ**

సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర రెడ్డి సంస్మరణ సభ ఈనెల 10న నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లోగలజి ఎల్ గార్డెన్ లోనిర్వహించడంజ రుగుతుందన్నారు.ఈ సంస్మర సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య లి అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్ రెడ్డి, లోడింగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి,గురిజ రామ చంద్రం,బంటు వెంకటేశ్వర్లు బోల్లగినరసింహ,తిర్పారి వెం కటేశ్వర్లు, ఆర్ అంజ చారి, బుచ్చి రెడ్డి లు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు ర్యాలీలు సభలను జయప్రదం చేయండి

**అక్షరకలం / ప్రతినిధి :**

శ్రామిక వర్గ పోరాటమైన వీర తెలంగాణ సాయిధరైతంగా పోరాటం ను హిందూ, ముస్లిం పంచాయతీగా బిజెపి ప్రచారం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు. ప్రజల చరిత్రను వక్రీకరిస్తూ, మతాల మధ్య చిచ్చు పెడుతున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు. ఈ నెల 10 నుండి 17 వరకు జిల్లావ్యాప్తంగా ర్యాలీలు సభలు నిర్వహించి పార్టీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 10వ తేదీన కామ్రేడ్ చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించి ప్రతి గ్రామ శాఖలో మండల స్థాయిలో పార్టీ జెండాను ఎగరవేయాలని వారు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 12న సిపిఎం జాతీయ అగ్ర నాయకులు సీతారాం



ఏచూరి ప్రథమ వర్ధంతి సభలను గ్రామ మండల నియోజకవర్గస్థాయిలో సభలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. సమకాలిన రాజకీయాలు, మతం, రాజ్యాంగ పరిరక్షణ అనే అంశంపై సెమినార్స్ నిర్వహించాలి.1946–51 మధ్య నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన విరోచిత పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని వారు అన్నారు.

భూస్వాములు జాకీర్దారులు నిజాం కసాయి రాక్షసులకు వ్యతిరేకంగా ఆనాడు సాయిధ దళాలైన రజాకారులను ఎదుర్కోవడానికి రైతులు మహిళలు పిల్లలు గెరిల్లా దళాలుగా ఏర్పడి ఉద్యమించాలని వారు గుర్తు చేశారు. వేలాది గ్రామాలలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటం నాలుగువేల మంది అమరులు తమ రక్తం చిందించి పదివేల ఎకరాల భూమిని ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులను వారు అన్నారు. వారి త్యాగాన్ని గుర్తుచేస్తూ ఈ వారం రోజులపాటు సభలు ర్యాలీలు సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని సిపిఎం పార్టీ పిలుపునిస్తుంది. బిజెపి నాయకులు ఈ చరిత్ర పోరాటాన్ని నీరుగార్చి మతరంగు పులిమి హిందూ ముస్లిం పోరాటంగా జరుపుతున్న మతోన్మాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తున్నాం. దున్నేవాడిదే భూమి గీసే వాడికి చెట్టు తమ వ్యవసాయాన్ని స్వేచ్ఛగా చేసుకోవడా నికి,ప్రజాస్వామ్యం కావాలని వెట్టిచాకిరి ని నిర్మూలించాలని, జరిగిన పోరాట చరిత్ర నేటికీ ఆధారాలు సాక్షాలతో నేటికీ ఉన్నాయని తెలియజేస్తున్నాం. ఆ పోరాట వారసులుగా నిజాం కు వ్యతిరేకంగా పోరాడిన పోరాట యోధులను సన్మానించి గౌరవించాలని తెలియజేస్తున్నాం. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపాలు ఫోటోల దగ్గర పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించాలని తెలియజేస్తున్నాం. నాటి సాయుధ రైతాంగ తెలంగాణ పోరాటమే చరిత్రలో నేటికీ మన ముందు ఉన్నది ఈ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి నాయకుల బండారాన్ని ఎండగట్టాలని అన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955